నమస్తే తెలంగాణ

వాతావరణం
గరిష్ఠం 30°
కనిష్ఠం 16°

రాజన్న సిరిసిల్ల

బుధవారం 3, జనవరి 2018 ntnews.com ntrajanna.com పేజీలు : 16



లబ్ధిదారుడికి అందించిన ట్రాక్టర్‌పై ఎమ్మెల్యే, నాయకులు

సబ్బండ వర్ణాల అభివృద్ధే ధ్యేయం

- మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్
- మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- లబ్ధిదారులకు గొర్రెలు, ట్రాక్టర్ల పంపిణీ 3

సిరిసిల్ల పట్టణంలోని రెస్టారెంట్‌లో దాడులు చేస్తున్న మున్సిపల్ అధికారులు





హోటళ్లలో లభించిన కుళ్లిన పదార్థాలు

2లో

భోజన ప్రియులూ..

కేర్‌ఫుల్

- రెస్టారెంట్లు, హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో నాసిరకం ఆహారం?
- కుళ్లిన మాంసం, పాడైన సరుకులతో బిర్యానీ
- వాసన రాకుండా కాస్మొటిక్స్ ఐటెమ్స్
- కల్తీ పదార్థాలతోనూ వంటకాల తయారీ
- మున్సిపల్ అధికారుల దాడుల్లో బట్టబయలు
- బయట తిండిపై అనుమానాలు

భోజనప్రియులూ.. తస్మాత్ జాగ్రత్త! మీరు రెస్టారెంట్లు, హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో ఇష్టంగా లొట్టలేసుకుంటూ తింటున్న బిర్యానీ ఏ మూడు రోజులదో, నాలుగు రోజులదో అయ్యుండచ్చు! పైకి ఘుమఘుమలాడుతున్నా అది కుళ్లిన, పాడైన మాంసంతో తయారు చేసింది కావచ్చు! వాసన రాకుండా వేడి చేసో.. లేదంటే కాస్మొటిక్ ఐటెమ్స్ కలిపో ఇవ్వచ్చు! ఇతర వంటకాల్లోనూ నాణ్యత లేకపోవచ్చు! అందులోనూ కల్తీ పదార్థాలు వాడచ్చు! మంగళవారం పట్టణంలోని ఓ రెస్టారెంట్లో మున్సిపల్ అధికారులు జరిపిన దాడుల్లో ఈ చేదు నిజం బట్టబయలైంది. ఇదే తీరున మిగతా హోటళ్లపైనా అనుమానాలు వ్యక్తమవుతుండగా, జిల్లావాసుల్లో ఆందోళన వ్యక్తమవుతున్నది.

- రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, నమస్తే తెలంగాణ

59 మందిపై ఈసీ వేటు!

- నగర పంచాయతీ ఎన్నికల ఖర్చు వివరాలివ్వని ఫలితం
- లెక్కలు సమర్పించని అభ్యర్థులకు ఎన్నికల కమిషన్ నోటీసులు
- వచ్చే ఎన్నికల్లో పోటీ చేయకుండా ఆదేశాలు
- పకడ్బందీగా రికార్డుల నమోదు 15

-వేములవాడ, నమస్తే తెలంగాణ


బయట పోసినందుకు ఫైన్ వేశారు

- బహిరంగ మూత్ర విసర్జన చేసిన ఐదుగురికి జరిమానా
- చర్యలు చేపట్టిన మున్సిపల్ అధికారులు 7

నిబంధనలు పాటించాలి

- అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చర్యలు
- కలెక్టర్ కృష్ణభాస్కర్
- కొడుముంజ ఇసుక క్వారీలో ఆకస్మిక తనిఖీ
- పోలీస్ స్టేషన్‌కు 5 ఇసుక లారీల తరలింపు 16

ఇసుక క్వారీలో నడుచుకుంటూ వెళ్తున్న కలెక్టర్ కృష్ణభాస్కర్



ఇసుక రవాణాలో నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ కృష్ణభాస్కర్ హెచ్చరించారు. మంగళవారం సాయంత్రం వేములవాడ మండలం కొడుముంజ ఇసుక క్వారీని ఆకస్మికంగా తనిఖీ చేసి, ఐదు ఇసుక లారీలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. -వేములవాడ రూరల్

బోనాలతో క్యూలో నిల్చున్న మహిళలు



9లో

సల్లంగ చూడు పోశమ్మ తల్లీ..

భోజన ప్రియులూ.. చేకర్‌ఫుల్

- రెస్టారెంట్లు, హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో నాసిరకం ఆహారం?
- కుళ్లిన మాంసం, పాడైన సరుకులతో బిర్యానీ
- వాసన రాకుండా కాస్మొటిక్స్ ఐటెమ్స్
- కల్తీ పదార్థాలతోనూ వంటకాల తయారీ
- మున్సిపల్ అధికారుల దాడుల్లో బట్టబయలు
- బయట తిండిపైనా అనుమానాలు



ప్లాస్టిక్ సంచిలో నిల్వ ఉంచిన కుళ్లిన చికెన్

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, నమస్తేతెలంగాణ : జిల్లాలో రెస్టారెంట్లు, హోటళ్లు, టిఫిన్ సెంటర్లు కోకొల్లలుగా వెలుస్తున్నాయి. అయితే వీటిల్లో విక్రయించే ఆహార పదార్థాల్లో నాణ్యతపై ఆది నుంచీ అనుమానాలు వ్యక్తమవుతూనే ఉన్నాయి. కుళ్లిపోయిన, పాచిపోయిన ఆహార పదార్థాలను, కల్తీలను వాడేస్తున్నారన్న విమర్శలొస్తూనే ఉన్నాయి. కొన్ని చోట్ల మటన్, చికెన్‌ను వారం నుంచి పది రోజులపాటు ఎలాంటి జాగ్రత్తలు లేకుండా నిల్వ చేసి, బిర్యానీ తయారు చేస్తున్నారు. పైగా మిగిలిన బిర్యానీని మూడు, నాలుగు రోజులపాటు విక్రయిస్తున్నారు. దుర్వాసన రాకుండా వేడి చేసి వడ్డిస్తున్నారు. లేదంటే కాస్మొటిక్ ఐటెమ్స్ కలుపుతున్నారు. రుచిలో తేడా రాకుండా ఉండేందుకు వేడి వేడి సూపులనూ ఇస్తున్నారు. ఇదే సమయంలో కల్తీ, నాసిరకం పదార్థాలు, ప్రమాదకర రంగులతోనూ ఇతర వంటకాలను తయారు చేస్తున్నారు. రోజుల తరబడి నిల్వ చేసిన ఆహార పదార్థాలను ఉపయోగిస్తు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వ్యాపారుల మోసాలు మున్సిపల్ అధికారుల దాడుల్లో ఒక్కొక్కొటిగా వెలుగు చూస్తున్నాయి.

'నూతన' వేడుకల్లో..

డిసెంబర్ 31 వచ్చిందంటే చాలు బార్లు, రెస్టారెంట్లకు భలే గిరాకీ ఉంటుంది. ఏడాదిలో వచ్చే ఆదాయం ఒక్కరోజుల్లో వస్తుందంటే ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు. తాగి ఊగి తందనాలు ఆడే వాళ్లను ఆసరా చేసుకుని హోటల్ వ్యాపారులు కుళ్లిన పదార్థాలతో రోగాలు అంట గడుతున్నారన్న విమర్శలు వ్యక్త మవుతున్నాయి. సిరిసిల్ల జిల్లాగా ఏర్పడిన తర్వాత రెస్టారెంట్లు ఏర్పాడ్డాయి. అద్దాల మేడల్లో ఉన్న ఈ రెస్టారెంట్లలో మంచి ఆహారం దొరుకుతుందన్నది ప్రజల నమ్మకం. అలాంటి హోటళ్లు నోరూరేంచే బిర్యాని లొట్టలేసుకుంటూ తినే భోజనప్రియుల పాలిట శాపంగా మారుతున్నాయి. ప్లాస్టిక్ సంచుల్లో పెట్టి ఫ్రిజ్‌లలో దాచిన కుళ్లిన చికెన్, మాంసం, బూజు పట్టిన మైదా పిండి వంటి పదార్థాల కంపును చూసిన మున్సిపల్ అధికారులే వాంతులు చేసుకునే పరిస్థితి వచ్చిందంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.

ఆఫర్ల మాటున అనారోగ్యం

పండుగల సమయంలో ఆఫర్ల పేరిట వ్యాపారం చేయడం మామూలే. ఇయర్ ఎండింగ్ సమయంలో యువతను ఆకట్టుకునేలా భారీ ఆఫర్లతో నాసిరకం ఆహారాన్ని అంటగడుతున్నారు హోటళ్ల నిర్వాహకులు. ఈక్రమంలో ఈసారీ స్థానిక హోటళ్లు చికెన్, మటన్ బిర్యానీలకు స్పెషల్ ఆఫర్లు ప్రకటించాయి. అర్ధరాత్రి వరకు ఇయర్ ఎండింగ్ సంబరాలు జరుగుతుంటాయి కాబట్టి హోటల్ యజమానులంతా క్వింటాళ్ల కొద్ది మాంసం, చికెన్, చేపలు తెచ్చి పెట్టుకున్నారు. అమ్ముడు పోగా ఆ రోజు మిగిలిన చికెన్, మాంసం, వండిన పదార్థాలన్నింటినీ ప్లాస్టిక్ సంచుల్లో వేసి ఫ్రిజ్‌లో నిలువ చేస్తున్నారు. ఇవి కంపుకొట్టినా మరిగే నూనెలో తగినంత ఉప్పు, కారం, మసాలాలు దట్టిస్తే కమ్మని రుచికరమైన వాసన వస్తుంది. తినే వాళ్లకు తాజాగానే కనిపిస్తుంది. ఇలా ఆఫర్ల మాటున అనారోగ్యాన్ని అంటగడుతున్నారు.

పాచిపోయిన అన్నంతో ఆలు బిర్యాని..

సాధారణంగా రాత్రి వండిన అన్నం తెల్లారివరకు పాచిపోతుంది. అయితే ధనార్జనే ధ్యేయంగా పలు రెస్టారెంట్లలో పాచిన అన్నంతో ఆలు బిర్యాని విక్రయించడం ఆందోళన కల్గిస్తున్నది. మసాలాలు, నూనె, ఉప్పుకారంతోపాటు కాస్మొటిక్స్ కలిపితే మంచి వాసన ఉంటుంది. విషయం తెలియని అమాయక జనం దానినే లొట్టలేసుకుని తింటూ కొత్త రోగాలు కొని తెచ్చుకుంటున్నారు. జిల్లాలో ఇటీవల కల్తీ వస్తువుల తయారీ కేంద్రాలపై టాస్క్‌ఫోర్సు అధికారులు దాడులను ఉధృతం చేశారు. నిత్యావసరాలను కల్తీ చేస్తూ మోసాలకు పాల్పడుతున్న వారిని అదుపులోకి తీసుకున్నారు. తాజాగా హోటళ్లపై మున్సిపల్ అధికారులు దాడులు చేయడం, దాడుల్లో కుళ్లిన అహార పదార్థాలు లభించడంతో జిల్లావాసులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. జనం ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



స్వాధీనం చేసుకున్న కుళ్లిన మాంసం, బిర్యానిని ట్రాక్టర్‌లో డంపింగ్ యార్డుకు తరలిస్తున్న సిబ్బంది

నామమాత్రపు చర్యలే..

జిల్లాలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లు, హోటళ్లపై అధికారులు నామమాత్రంగా తనిఖీలు చేయడంతో వ్యాపారుల ఇష్టారాజ్యంగా మారింది. గతంలో మున్సిపల్ అధికారులు హోటళ్లపై దాడులు చేసి కుళ్లిన అహార పదార్థాలను పట్టుకున్న సంఘటనలు వెలుగులోకి వచ్చినా అధికారులు 'మామూలు'గా తీసుకున్నారన్న విమర్శలు వచ్చాయి. అధికారులు పెద్దగా పట్టించుకోకపోవడంతో వ్యాపారులు 'వండిందే వంట.. పెట్టిందే తిండి' అన్న చందంగా మారింది పరిస్థితి.

తాజాగా రెస్టారెంట్లపై జరిమానాలు..

జిల్లా కేంద్రంలోని పలు రెస్టారెంట్లు, హోటళ్లు, టిఫిన్ సెంటర్లపై మున్సిపల్ అధికారులు దాడులు ముమ్మురం చేశారు. కమిషనర్ రామాచారి, డీఈ నరేందర్, టీపీఎస్ అన్సర్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, వేముల రూప, పర్యావరణ ఇంజినీర్ రఘుల ఆధ్వర్యంలో మంగళవారం సిబ్బంది పెద్ద ఎత్తున దాడులు నిర్వహించారు. పలు హోటళ్లలో కుళ్లిన మాంసం, చికెన్, పిండి పదార్థాలను పెద్ద ఎత్తున స్వాధీనం చేసుకుని ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ యార్డుకు తరలించి పూడ్చిపెట్టారు. రుచి, పికాక్ రెస్టారెంట్లకు రూ. పది వేల చొప్పున జరిమానాలు విధించినట్లు కమిషనర్ రామాచారి తెలిపారు. అటు పట్టణంలోని సినిమా థియేటర్లపైనా దాడులు చేశారు. శుభ్రత లేని కారణంగా ఒక్కో థియేటర్‌కు రూ.5 వేల చొప్పున జరిమానాలు విధించారు.

పునరావృతం అయితే సీజ్ చేస్తాం



హోటళ్లు, రెస్టారెంట్లు ఆహారంలో శుచి, శుభ్రత పాటించాలి. ఆహారం తయారీలో తాజా పదార్థాలను వాడాలి. రెండు మూడు రోజుల నుంచి నిలువ ఉంచినవి, కుళ్లిపోయినవి, నాణ్యత లేని అహార పదార్థాలు వండిపెడితే కఠినచర్యలు తప్పవు. ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తే సహించం. మొదటి సారి జరిమానాలు విధించాం. మరోసారి పునరావృతమైతే రెస్టారెంట్లను సీజ్ చేస్తాం.

- రామాచారి, కమిషనర్

9 నుంచి జిల్లాస్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీలు

ఇల్లంతకుంట : మండలంలోని గాలిపెల్లి గ్రామంలో ఈ నెల 9,10,11 తేదీల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు గ్రామ ఈతరం యూత్ సభ్యులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలోట్ల గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి రూ.5016, ద్వితీయ బహుమతి రూ.3016, తృతీయ బహుమతి రూ. 2వేలు నగదు చెల్లించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో పోటీలు నిర్వహిస్తున్నట్లు జరుగుతుందని తెలిపారు. మరిన్న వివరాలకు మంజూర్ ఆలీ 9440554978, పీఈటి నర్ర శ్రీనివాస్ రెడ్డి 9441170270 లను సంప్రదించాలని కోరారు.

సుఖ సంతోషాలతో ఉండాలి



కోనరావుపేట : కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ లక్ష్మి

కోనరావుపేట: నూతన సంవత్సరం ప్రజలందరూ సుఖ సంతోషాలతో గడపాలనీ, అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఎంపీపీ సంకినేని లక్ష్మి అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నూతన సంవత్సర వేడుకలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ నూతన సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో శంకర్‌నాయక్, ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు తీగల రవీందర్ గౌడ్, ఏపీవో చంద్రయ్య, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదవాలి

రుద్రంగి: విద్యార్థులు కష్టపడి చదవాలని ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు, కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. సందర్భంగా ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మహిపాల్ రెడ్డి, ఇన్‌చార్జి సూర్యకిరణ్, ఉపాధ్యాయులు, ఉన్నారు.

నాయీ బ్రహ్మణ సంఘం ఆధ్వర్యంలో..

వేములవాడ రూరల్: మండల పరిషత్ కార్యాలయంలో ఆవరణలోని సినారె కళామందిరం సమీపంలో వేములవాడ రూరల్ మండల నాయీబ్రహ్మణ సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ఐ రాజశేఖర్, ఎస్‌టీవో మధు హాజరయ్యారు. అనంతరం కేక్‌కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమంలో నాయీబ్రహ్మణ సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు మాదాసు బాలరాం, పెద్దపల్లి నర్సయ్య, లక్ష్మన్, నర్సింహులు, సునిల్, తిరుపతితో పాటు తదితరులు పాల్గొన్నారు.

రాజన్న ఆలయ సమాచారం



- రాజన్న ఆలయంలో బుధవారం ఉదయం 3.45 నుంచి 4 గంటల వరకు మంగళవాయిద్యాలు.
- 4 నుంచి 4-30 వరకు సుప్రభాత సేవ.
- 4-30 నుంచి 5 వరకు స్వామివారి దర్శనం.
- 5 గంటలనుంచి 6.30 వరకు అర్చకులతో ప్రాత:కాలపూజ, భక్తులకు లఘు దర్శనం.
- 7.00 నుంచి 11.30 వరకు భక్తులకు స్వామి వారి దర్శనం, ఈ సమయంలో భక్తులు గర్భగుడిలోఅభిషేక పూజలకు అవకాశం.
- 11.30 నుంచి మధ్యాహ్నం 12.15 వరకు స్వామివారికి అన్నపూజ, మహానివేదన.
- మధ్యాహ్నం 12.15 నుంచి 3 వరకు వరకు స్వామివారికి భక్తులు అన్నపూజ మొక్కులు నిర్వహించుకోవచ్చు.
- 3 గంటల నుంచి సాయంత్రం 6 వరకు భక్తులకు స్వామివారి దర్శనం.
- 6 నుంచి రాత్రి 7 గంటల వరకు స్వామివారికి ప్రదోషపూజ.లఘుదర్శనం .గర్భగుడి ప్రవేశం లేదు.
- 7 గంటల నుంచి రాత్రి 9 వరకు స్వామివారి దర్శనం. భక్తులు గర్భగుడిలో ఆకులపూజ మొక్కులు నిర్వహించుకోవచ్చు.
- రాత్రి 9 గంటల నుంచి 10 వరకు స్వామివారికి నిశీపూజ. స్వామివారికి లఘు దర్శనం.

-వేములవాడ కల్చరల్

సినిమాలు

సిరిసిల్ల

నటరాజ్ డీలక్స్	హలో..
విమల్	ఎంసీఏ
శ్రీలక్ష్మి	2 కంట్రీస్

వేములవాడ

శ్రీరాజరాజేశ్వర	ఎంసీఏ
శివరామకృష్ణ	హలో..



సబ్బండ వర్ణాల అభివృద్ధే ధ్యేయం



ఆరెపల్లిలో గొల్ల కురుమలకు గొర్రెలను అందజేస్తున్న ఎమ్మెల్యే రసమయి



బాధిత మహిళ కు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

- ఎమ్మెల్యే రసమయి బాలకిషన్
- పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరు

ఇల్లంతకుంట : సబ్బండ వర్ణాల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పలు అభివృద్ధి పనులకు ఆయన హాజరయ్యారు. మండలంలోని ఆరెపల్లిలో యాదవ సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గ్రామంలో 18 మంది గొల్ల కురుమలకు గొర్రెలను పంపిణీ చేశారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన ట్రాక్టర్, కంప్యూటర్, ఫొటో కెమెరాను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. నిరుపేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఇందులో భాగంగానే అర్హులైన 15 మందికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వివిధ యూనిట్లను అందజేసినట్లు చెప్పారు. మండలంలోని 35 మందికి కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేసినట్లు పేర్కొన్నారు. విద్యుత్ షాక్‌తో మరణించిన మరో రెండు కుటుంబాలకు రూ:50 వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించారు. 2018లో అర్హులైన వారికి డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించి అందజేస్తామన్నారు. అనంతరం 2018 క్యాలెండర్ ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ గుడిసె ఐలయ్య, జడ్పీటీసీ సిద్దం వేణు, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ సంధ్యారాణి, సహకార సంఘం అధ్యక్షుడు రాఘవ రెడ్డి, మండలంలోని అన్ని బ్యాంకుల మేనేజర్లు, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గొడుగు తిరుపతి, వైస్ ఎంపీపీ దొంతి మల్లయ్య, సర్పంచులు కట్ట వెంకట్‌రెడ్డి, వెంకట చారి, పర్శరాం, మ్యాకల శ్రీనివాస్, గుర్రం భూపతి రెడ్డి, వినోద్, చంద్రయ్య, ఎంపీటీసీలు భాస్కర్, రాజేశం, బొప్ప నర్సయ్య, రొండ్ల తిరుపతి రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు అనీల్, సాదుల్, రాజిరెడ్డి, ఉప సర్పంచ్ బాలరాజు, నాయకులు గుండ ము త్తయ్య, చల్ల నారాయణ, రాజశేఖర్, వెంకటేశం, ఆరె కొమురయ్య, భూమయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

6న మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం

గంభీరావుపేట : మండల పరిషత్ సర్వ సభ్యవేశాన్ని ఎంపీపీ కమ్మరి గంగసాయవ్వ అధ్యక్షతన 6న నిర్వహిస్తున్నామని మంగళవారం ఎంపీడీఓ సురేందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు సకాలంలో హాజరు కావాలని ఎంపీడీఓ కోరారు.

ఎస్పీని కలిసిన 'ఈల రత్న' నర్సయ్య



ఎస్పీకి పుష్పగుచ్చం అందజేస్తున్న ఈలరత్న గడ్డం నర్సయ్య, చైర్మన్ ప్రభాకర్

సిరిసిల్ల క్రైం : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకోని ఎస్పీ విశ్వజిత్ కాంపాటిని మంగళవారం ఈలరత్న అవార్డు గ్రహీత, టీఆర్ఎస్ నాయకుడు గడ్డం నర్సయ్య మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలిపారు. వెంట శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయ అధ్యక్షుడు బైరి ప్రభాకర్ ఉన్నారు. వారికి ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

'సర్కారు బడుల్లో సకల సౌకర్యాలు'



ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న సర్పంచ్, నాయకులు

ఎల్లారెడ్డిపేట: సర్కారు బడుల్లో సకల సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తున్నదని బండలింగంపల్లి సర్పంచ్ బాల్‌రాజ్ నర్సాగౌడ్ అన్నారు. మంగళవారం ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ చేసి మాట్లాడారు. సింగరేణి నిధులు రూ. 4. లక్షలు ప్రహరీ నిర్మాణానికి మంజూరైనట్లు తెలిపారు. ఇప్పటికే పలు స్వచ్ఛంద సంస్థలు, దాతల సహకారంతో పలు రకాల సౌకర్యాలను ఏర్పాటు చేయించుకున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ సుధాకర్, ప్రధానోపాధ్యాయుడు రాజేశం, వార్డుసభ్యుడు బాలమల్లు, నేతలు వెంకట్రాజం, భాస్కర్‌రెడ్డి, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాలయాల్లో నూతనోత్సాహం

గంభీరావుపేట : మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు విద్యాలయాల్లో మంగళవారం నూతన సంవత్సర వేడుకలను నిర్వహించుకున్నారు. ఉపాధ్యాయులతో కలసి విద్యార్థులు సంబురాలు జరుపుకున్నారు. కేక్‌ను కట్ చేసి, స్వీట్లు పంచి పెట్టుకున్నారు. శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మంచి ఫలితాలు సాధించాలని ఉపాధ్యాయులు సూచించారు. అధ్యాపక బృందం, తదితరులు పాల్గొన్నారు.



బాలికల పాఠశాలలో ప్రార్థన చేస్తున్న విద్యార్థినులు

నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి

- జడ్పీటీసీ తోట ఆగయ్య



శిక్షణా కేంద్రానికి స్థలాన్ని పరిశీలిస్తున్న జడ్పీటీసీ, ఎంపీడీఓ

ఎల్లారెడ్డిపేట: ఉపాధికి అవసరమయ్యే నైపుణ్యాలను నిరుద్యోగ యువత మెరుగుపరుచుకోవాలని జడ్పీటీసీ తోట ఆగయ్య పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని ఈడబ్ల్యూఆర్ కేంద్రాన్ని ఎంపీడీఓ చిరంజీవితో కలిసి పరిశీలించి మాట్లాడారు. దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్‌సౌజన్యం, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పదోతరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ ఉత్తీర్ణులు, అనుత్తీర్ణులు ఆంగ్లభాషా నైపుణ్యం పెంచుకునేందుకు ఈ కేంద్రం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. మండలకేంద్రంలోని ఎస్టీ హాస్టల్‌ను ముస్తాబాద్‌కు తరలించినందున భవనం ఖాళీగా ఉన్నదని, సదరు భవనంలో నైపుణ్య శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు జడ్పీటీసీ పేర్కొన్నారు. భవనం మరమ్మతులకో సం రూ.2.4లక్షలు మంజూరైనట్లు తెలిపారు. త్వరలోనే శిక్షణాకేంద్రం ప్రారంభం అవుతుందని, బ్యాచుకు 35మంది ఉంటారని, ఉచిత వసతి సౌకర్యం ఉంటుందన్నారు. ఎంపీడీఓ చిరంజీవి, డీపీఎం సంజీవ్, కో ఆప్షన్ సభ్యుడు హసన్, నేతలు నమిలికొండ నర్సయ్య, భాస్కర్, గ డ్డి సురేశ్, బడే రమేశ్ పాల్గొన్నారు.

అన్నదాత ఆనందమే ధ్యేయం



పెద్దచెరువు మరమ్మతు పనులను పరిశీలిస్తున్న మండల ప్రజాప్రతినిధులు

ముస్తాబాద్: అన్నదాత ఆనందమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ సర్వర్‌పాషా, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తుల అంజయ్య, సెస్ డైరెక్టర్ ఏనుగు విజయరామారావు పేర్కొన్నారు. మం డల కేంద్రంలోని పెద్ద చెరువును ఆధునీకరించి నీటి సామర్థ్యాన్ని పెంచడంతో పాటు ఆయకట్టు స్థిరీకరణ, భూగర్భజలాలు పెంచేలా మంత్రి కేటీఆర్ సహకారంతో రూ. 5.9 కోట్లతో జరుగుతున్న మరమ్మతు పనులను స్థానిక నాయకులతో కలసి పరిశీలించారు. వారు మాట్లాడుతూ రైతు బిడ్డ ముఖ్యమంత్రి అయినందునే రైతులను రాజులుగా ఎదగాలని వ్యవసాయ రంగానికి 1 నుంచి 24 గంటల నిరంతర విద్యుత్ ఇస్తున్నారని పేర్కొన్నారు. మేడిగడ్డ వద్ద గోదావరి నీటిపై బ్యారేజ్ లు నిర్మించి పంపుహౌజ్‌లా ద్వారా రివర్స్‌లో నీటిని చెరువుల్లోకి మళ్లించి తెలంగాణలోని బీడు భూములను సాగులోకి తీసుకువచ్చేందుకు పనులు శరవేగంగా సాగుతున్నాయన్నారు. సర్పంచ్ నల్ల నర్సయ్య, టీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు కొమ్ము బాలయ్య మండల కోఆప్షన్ సభ్యుడు అన్వర్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు జంగం సిద్దయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మట్ట రాజిరెడ్డి, టీఆర్ఎస్ నాయకులు యాది మల్లేశ్‌యాదవ్, చెవుల మల్లేశ్‌యాద్, రమేశ్‌రెడ్డి, సురేందర్‌రావు, గాండ్ల సుమతి, రమణరెడ్డి, దేవేందర్, భరత్, రాజు పాల్గొన్నారు.

పశుఆరోగ్యంపై దృష్టి పెట్టాలి

- జిల్లా పశువైద్యాధికారి రమణమూర్తి

ఎల్లారెడ్డిపేట : పాడిరైతులు పశువుల ఆరోగ్య స్థితిగతులపై కూడా దృష్టిసారించాలని జిల్లా పశువైద్యాధికారి టీవీ రమణమూర్తి అన్నారు. మంగళవారం తిమ్మాపూర్‌లో గాలికుంటు వ్యాధి చికిత్స శిబిరాన్ని జడ్పీటీసీ తోట ఆగయ్యతో కలిసి సందర్శించి మాట్లాడారు. శిబిరం 13వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. మార్కెట్‌కమిటీ చైర్మన్ అందెసుభాష్, పశువైద్యాధికారి రేణుక, నేతలు క్రిష్ణారెడ్డి, కొండరమేశ్, సీత్యానాయక్, నరేశ్, కొమ్రయ్య పాల్గొన్నారు.



ఎస్ఎండీ క్యాంపులో పాల్గొన్న రమణమూర్తి, జడ్పీటీసీ

సినీ గాయకుడికి ఆత్మీయ సత్కారం

గంభీరావుపేట: ప్రముఖ సినీ నేపథ్య గాయకుడు జై శ్రీనివాస్‌ను శ్రీరామ కళాశాల ఆధ్వర్యలో ఘనంగా. సన్మానించారు. మండలం కేంద్రంలోని శ్రీరామ జూనియర్ కళాశాలలో మంగళవారు ఏర్పాటు చేసుకున్న సమావేశానికి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలిసారిగా అంతర్జాతీయ చలన చిత్రంలో బతుకమ్మ పాటను పాడి ఇటీవల శ్రీనివాస్ తెలుగు బుక్ ఆఫ్ రికార్డులో స్థానం సంపాదించాడు. హాలీవుడ్ సినిమా 'ది ఇండియన్ పోస్టు మాన్' సినిమాలో బతుకమ్మ పాటను పాడాడు. కళాశాలలో కార్యక్రమానికి వచ్చిన శ్రీనివాస్ ప్రతిభను ప్రశంసిస్తూ అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. లక్ష్యాలను ఎంచుకునేందుకు తమలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయాలని విద్యార్థులకు శ్రీనివాస్ సూచించాడు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శంకర్, డైరెక్టర్ శ్రీనివాస్, అధ్యాపకులు రాములు, మహేందర్‌రెడ్డి, సతీష్, శ్రీనివాస్, నవీన్, విద్యార్థులు పాల్గొన్నారు.



జై శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న అధ్యాపక బృందం

Find the value of 13_{c_r}?



10th Class MATHS SPECIAL



K. Kumar
Sr. Faculty,
Hyd
94929 56214

BINOMIAL THEOREM

Introduction: -

→ n is a positive integer than $(x+a)^n = n_{c_0}x^n + n_{c_1}x^{x-1}a + n_{c_2}x^{x-2}.a^2 + \cdots \ldots\ldots nc_r x^{x-2}\cdot a^2 + \cdots . + n_{c_n a^2}$

→ The expansion of $(x+a)^n$ contains $(x+1)$ terms

→ In the expansion the coefficients $n_{c_0}, n_{c_1}, n_{c_2}$ ....x_{c_n} are called binomial coefficients and these are simply denoted by c_0, c_1, c_2 ....c_n

→ $T_{r+1} = n_{c_r} x^{n-r} a^r$

→ Middle terms in the expansion of $(x+a)^n$:

→ If n is even then $\left(\frac{n}{2}+1\right)^{th}$ the term is middle term

→ If n is added then $\left(\frac{n+1}{2}\right)^{th}$ and $\left(\frac{n+3}{2}\right)^{th}$ terms are middle terms

→ If $|x| < 1$ then
(i) $(1+x)^{-1} = 1 - x + x^2 - x^3 - x^4 + \ldots\ldots + (-1)^r x^r + \ldots\ldots$
(ii) $(1-x)^{-1} = 1 + x + x^2 + x^3 + \ldots\ldots\ldots + x^r$
(iii) $(1+x)^{-2} = 1 - 2x + 3x^2 - 4x^3 + \ldots\ldots + (-1)^r (r+1)x^r \ldots\ldots$
(iv) $(1-x)^{-2} = 1 + 2x + 3x^2 + 4x^3 + \ldots.(r+1)x^2 + \ldots\ldots$

→ If x is real number such a that $-|x| < 1$ and p q are positive integers then

(i) $(1+x)\frac{p}{q} = 1 + \frac{p}{1!}\cdot\left(\frac{x}{q}\right) + \frac{p(p-q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots + p(p-q)\ldots\ldots(p-(r-1)q)\left(\frac{x}{q}\right)^r + \cdots\infty$

(ii) $(1-x)^{\frac{p}{q}} = 1 - \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + \frac{p(p-q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \ldots\frac{(-1)^r p(p-q)}{r!}\ldots\ldots\frac{(p-(r-1)q)}{r1}\left(\frac{x}{q}\right)^r \ldots\ldots\ldots\infty$

(iii) $(1+x)\frac{-p}{q} = 1 + \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + p\frac{(p+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots.\infty$

(iv) $(1+x)\frac{-p}{q} = 1 + \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + \frac{p(p+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots. + \frac{p(p+q)\ldots(p+(r-1)q)}{r!}\left(\frac{x}{q}\right)^2 + \cdots\infty$

2 Marks

1) If 22_{cr} is the largest binomial coefficient in the expansion of $(1+x)^{22}$. Find the value of 13_{cr}

Sol: - n = 22 or an even number
[largest binomial coefficient is $n_{c_{\frac{n}{2}}}$]
i.e., 22 c = 22_{cr}

$\frac{22^{11}}{2_1}$ (22 and 2 struck out)

$22\ c_{11} = 22_{cr}$

$[n_{c_r} = n_{c_s}\ then\ [r = s]]$ $\boxed{11 = r}$

∴ value of $13_{c_{11}} = 13_{c_2} = \frac{13\times 12^6}{2_1\times 1} = 78$

Value of $13_{c_{11}} = 78$

2) Find the no of terms in the expansion of $(2x+3y+z)^7$

Sol: The no of terms in expansion
$(2x+3y+z)^7 = \frac{(n+1)(n+2)}{2} = \frac{(7+1)(7+2)}{2} = 4\times 9 = 36$

∵The no of terms is $(x+y+z)$ is $\frac{(n+1)(n+2)}{2}$

3) Find the set of values of x for which (i) $(2+3x)\frac{-2}{3}$ is valid

Sol: - Given $(2+3x)\frac{-2}{3} = 2\frac{-2}{3}\left[1+\frac{3n}{2}\right]^{\frac{-3}{2}}$ here $x = \frac{3x}{2}$
[Binomial expansion is valid $|x| < 1$]
$\therefore \left|\frac{3x}{2}\right| < \Rightarrow |x| < \frac{2}{3} \Rightarrow -\frac{2}{3} < x < \frac{2}{3}$

∴ For $x \in \left(-\frac{2}{3}, \frac{2}{3}\right)$ the given expansion is valid

4) Find the middle terms in the expansion of $\left(\frac{3x}{7} - 2y\right)^{10}$

Sol: Given $\left(\frac{3x}{7} - 2y\right)^{10}$ n = 10

If n is even middle term is $\frac{T_n+2}{2} = \frac{T_{10}+2}{2} = \frac{l_{12}}{2}T_6$

$T_{r+1} = n\left(r^{x^{n-2}}a^r\right) = T_6 = T_5 + 1$

$= {}^{10}C_5\left[\frac{3x}{7}\right]^{10-5}(-2y)^5 = {}^{10}C_5\left(\frac{3x}{7}\right)^5(-2)^5y^5$

$= {}^{10}C_5\left(\frac{3}{7}\right)^5(-2)x^5y^5$

5) Find the term independent in x in the expansion of $\left(\frac{2x}{5}\right)^2 + \left(\frac{2x^2}{5} + \frac{15}{4x}\right)^9$

Sol: Given $\left(\frac{2x^2}{5} + \frac{15}{4x}\right)^9$

Here $n = 9, p = 2, q = 1 \Rightarrow r = \frac{(9)(2)}{2+1} = 6$

$T_{r+1} = T_{6+1} = 9_{C_6}\left(\frac{2}{5}\right)^3\left(\frac{15}{4}\right)^6$

$T_{r+1} = T_{6+1} = T_7$ is the term independent of x

6) Prove that $C_9 + 2C_1 + \Delta C_2 + 8C_3 + \ldots. + 2nc_n = 3^n$

Sol: We have $(1+x) = C_9 + C_1x + C_2x^2 + \ldots. + C_nx^n$
Put $x = 2$
$(1+2)^n = C_0 + C_12 + C_22^2 + \ldots\ldots.. + C_n2^n$
$\therefore C_0 + 2C_1 + 4C_2 + \ldots\ldots. + 2nC_n = 3^n$



7) If $(1 + x + x2)^n = a_0 + a_1x + a_2x^2 + \ldots.. + a_{2n}x^{2n}$ Then find the value of $a_0 + a_2 + a_4 + \cdots.. + a_{2n}$

Sol: Let $(1+x+x^2)^n = a_0 + a_1x + a_2x^2 + \ldots.. + a_{2n}x^{2n}$ .... (1)

Put $(x-1)$ in equal (1) we get
$3^n = a_0 + a_1 + a_2 + \ldots.. + a_{2n\rightarrow}\ldots\ldots\ldots..(2)$
Put $x = -1$ in equation (1) we get
$1 = a_u - a_1 - a_3 + \ldots.. + a_{2n}\ldots\ldots\ldots(3)$
Adding 2 and 3 we get $3^n + 1 = 2(a_0 + a_2 + \cdots. + a_{2n})$
$\therefore a_0 + a_2 + \cdots. + a_2 = \frac{3^n+1}{2}$

8) Find the remainder when $2\cdot{}^{2013}$ is divided by 17

Sol: $2^{2013} = (2^A)^{503}\cdot 2$
$= (17-1)^n\cdot 2$ where n = 503
$= ({}^nC_0\,17^n - {}^nC_1\,17^{n-1} + {}^nC_2\,17^{n-2}\ldots\ldots + {}^nC_{n-1}\,17\text{-}1)\,.\,2$
$= 2\,[{}^nC_0\,17^n - {}^nC_1\,17^{n-1} + {}^nC_2\,17^{n-2} - \ldots\ldots. + {}^nC_{n-1}{}^{17})\text{-}2$
$= 17\,[2({}^nC_0\cdot 17^{n-1} - {}^nC_1\,17^{n-2}\ldots.. + {}^nC_{n-1}\,17)]\,\text{-}2$
= 17q -2 where q is integer
= 17q - 17 + 17 -2 = 17 (q - 1) +15
∴ Remainder = 15

9) If the coefficient of $(2r+4)^{th}$ term and $(3r+4)^{th}$ term in expansion of $(1+x)^{21}$ are equal then find r

Sol: Given expansion is $(1+x)^{21}$
Coefficient of T_{r+1} is 21_{Cr} Now the coefficient of $(2r+4)^{th}$ term $21\,C_{2r} + 3$.Now the coefficient of $(3r+4)^{th}$ term $21\,C_{3r}$ +3 given coefficient are casual
→ ${}^{21}C_{22} = 21\,C_{3r} + 3$
2r + 3 = 3r + 3 (or) (2r + 3) + (3r + 3) = 21
r = 0 (or) 5r = 5
r = 3 ∴ r = 3

7 Marks

1) If $x = \frac{5}{(2!)3} + \frac{5.7}{(3!)3^2} + \frac{5.7.9}{(4!)3^3} + \ldots\ldots$ then find the value of $x^2 + 4x$

Sol: Given that $x = \frac{5}{(2!)3} + \frac{5.7}{(3!)3^2} + \frac{5.7.9}{(4!)3^3} + \ldots\ldots$

multiplying with s on both sides we get

$3x = \frac{3.5}{2!3} + \frac{3.5.7}{3!3^2} + \frac{3.5.7.9}{4!3^5} + \ldots\ldots$

$x = \frac{3.5}{2!3} + \frac{3.5.7}{3!3^3} + \frac{3.5.7.9}{4!3^4}$

$x = \frac{3.5}{2!} + \frac{3.5.7}{3!}\left(\frac{1}{3}\right)^3 + \frac{3.5.7.9}{4!}\left(\frac{1}{3}\right)^4 + \cdots$

Adding $1 + \frac{3}{11}$ on both sides we get

$1 + \frac{3}{11} + x = 1 + \frac{3}{2!}\left(\frac{1}{3}\right) + \frac{3.5.7}{3!}\left(\frac{1}{3}\right)^3 + \frac{3.5.7.9}{4!}\left(\frac{1}{3}\right)^4 + \cdots.\ \ldots\ldots\ldots\infty$

R.H.S is compared with $1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{r}{q}\right) + \cdots$

Where P = 3 +q =5 → q = 2 and $\frac{x}{q} = \frac{1}{3} \rightarrow x = \frac{2}{3}$

$\because 1 + \left(\frac{px}{q}\right)\frac{p}{1!} + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots(1+x)\frac{-P}{q}$

$\therefore 1 + \frac{3}{1!} + x = \left(1\,\frac{-2}{3}\right)^{-3/2} = \left(\frac{1}{3}\right)^{-3/2} = (3)^{3/2}$

2) If $x = \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots\infty$ then find $3x^2 + 6x$

Sol: Given $x = \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots\infty$

Adding 1 on both sides

$\rightarrow 1 + x = 1 + \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots$

$\rightarrow 1 + x = 1 + \frac{1}{1}\left(\frac{1}{5}\right) + \frac{1.3}{2!}\left(\frac{1}{5}\right)^2 + \cdots$

$\rightarrow 1 + \frac{1}{1!}\left(\frac{1}{5}\right) + \frac{1.3}{2!}\left(\frac{1}{5}\right) + \cdots$

RHS is compared with $1 + \frac{P}{1!}\cdot\left(\frac{x}{q}\right) + \frac{P(P+Q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots$

Where P = 1, P + q = 3, → q=2 and $\frac{x}{q} = \frac{1}{5} \rightarrow x = \frac{2}{5}$

$\because 1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots = (1-x)\frac{-P}{q}$

$\therefore 1 + \frac{P}{1!}x = \left(1 - \frac{2}{5}\right)^{\frac{-1}{2}} = \left(\frac{3}{5}\right)^{\frac{-1}{2}}$

$1 + x = \frac{5}{3}$ Now squaring on both sides

$\rightarrow (1+x)^2 = \left(\left(\frac{5}{3}\right)^{\frac{1}{2}}\right) \rightarrow 1 + x^2 + 2x = \frac{5}{3}$

$\rightarrow x^2 + 2x = \frac{5}{3} - 1 \rightarrow x^2 + 2x = \frac{2}{3}$

$\rightarrow 3x^2 + 6x = 2$

3) Find the sum of the infinite series $\frac{7}{5}\left[1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\left(\frac{1}{104}\right) + \frac{1.3.5}{1.2.3}\left(\frac{1}{10}\right) + \cdots\right]$

Sol: $1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\left(\frac{1}{104}\right) + \frac{1.3.5}{1.2.3}\left(\frac{1}{10}\right) + \cdots = 1 + \frac{1}{1!}\left[\frac{1}{100}\right] + \frac{1.3}{2!}\left[\frac{1}{100}\right]^2 + \cdots$

RHS is compared with $1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots$

Where P = 1 , p+q =3, q= 2 and $\frac{x}{q} = \frac{1}{100}$

$\rightarrow x = \frac{9}{100} = \frac{2}{100}$

$\because 1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots = (1-x)\frac{-D}{q}$

$1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\cdot\frac{1}{10^4} + \frac{1.3.5}{1.2.3}\cdot\frac{1}{10^6} + \cdots = \left[1 - \frac{2}{100}\right]^{\frac{-1}{2}}$

$= \left[\frac{98}{200}\right]^{\frac{-1}{2}} = \left[\frac{49}{50}\right]^{\frac{-1}{2}} = \left[\frac{50}{49}\right]^{\frac{1}{2}} = \frac{5\sqrt{3}}{7}$

$\therefore \frac{1}{5}\left[1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\cdot\frac{1}{10^4} + \frac{1.3.5}{1.2.3}\cdot\frac{1}{10^6} + \cdots\right] = \frac{7}{5}\cdot\frac{5\sqrt{2}}{7} = \sqrt{2}$

4) If the coefficients are 4 consecutive terms in expansion of $(1+x)^n$ are a_1, a_2, a_3, a_4 respectively then show that $\frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4} = \frac{2a_2}{a_2+a_3}$

Sol: Let $T_r\ T_{r+1}\ T_{r+2}\ T_{r+3}$ are 4 consecutive terms in expansion of $(1+x)^n$

Given a_1, a_2, a_3, a_4 are coefficients of 4 consecutive terms in $(1+x)^n$ respectively

Let $a_1 = {}^nC_r, a_2 = {}^nC_r, a_3 = {}^nC_{r+1}, a_4 = C_{r+2}$

LHS = $\frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4}$

$\frac{a_1}{a_1\left[1+\frac{a_2}{a_1}\right]} + \frac{a_3}{a_3\left(1+\frac{a_4}{a_3}\right)} = \frac{1}{1+\frac{{}^nC_{r+2}}{{}^nC_{r+1}}} = \frac{1}{\frac{1+n-x+1}{2}} =$

$\frac{1}{\frac{1+n-(x+2)+1}{x+2}}$

$\frac{1}{\left[\frac{r+n-r+1}{r}\right]} + \frac{1}{\left[\frac{(r+2)+n-(r+2)+1}{r+2}\right]} = \frac{r}{n+1} + \frac{r+2}{n+1} = \frac{r+r+2}{n+1}$

$= \frac{2r+2}{n+1} = \frac{2(r+1)}{n+1}$

R.H.S = $\frac{2a_2}{a_2+a_3} = \frac{2a_2}{a_2\left[1+\frac{a_3}{a_2}\right]} = \frac{2}{1+\frac{{}^nc_r+1}{{}^nc_r}} = \frac{2}{1+\frac{n-(r+1)+1}{r+1}}$

$= \frac{2}{\frac{r+1+n-r-1+1}{r+1}} = \frac{2(r+1)}{n+1} = LHS$

$\therefore \frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4} = \frac{2a_2}{a_2+a_3}$

5) If the 2nd and 4th terms is the expansion of $(a+x)^n$ are respectively 240, 720, 1080 find a, x, n

Sol: Given expansion = $(a+x)^n$ general term is $T_{r+1} = {}^nC_r\,a^{n-r}x^x$

2nd term = $T_2 = T_{1+1} = {}^nC_1\,a^{(n-1)}x^x = 240$ ....(1)

3rd term = $T_3 = T_{2+1} = {}^nC_2\,(a)^{n-2}(x)^2 = 720$ ....(2)

4th term = $T_4 = T_{3\text{-}1} = {}^nC_3\,(a)^{n-3}(x)^3 = 1080$ ....(3)

Now $\frac{(ii)}{(i)} \rightarrow \frac{n_{c_2}}{n_{c_1}} \times \frac{a^{n-2}}{a^{n-1}x} = \frac{720}{240} = 3$

$\rightarrow \frac{n-1}{2}\times a^{-1}\times x = 3\left[\frac{n-1}{2}\right]\left(\frac{r}{a}\right) = 3$

$\rightarrow \frac{x}{a} = \frac{6}{n-1}\ldots.(iv).\ \frac{{}^nc_r}{{}^nc_{r-1}} = \frac{n-r+1}{r}$

Now $\left(\frac{iii}{ii}\right) \Rightarrow \frac{n_{c_3}a^{n-3}}{n_{c_2}a^{n-2}} = \frac{1080}{720} = \frac{3}{2} \Rightarrow \frac{n-2}{3}\times a^1$

$xx = \frac{3}{2} \Rightarrow \left[\frac{n-2}{3}\right]\times\left[\frac{x}{a}\right] = \frac{3}{2}$

$\frac{x}{a} = \frac{9}{2(n-2)}\ldots\ldots.(v)$

Equating both values (iv)and (v)

$\frac{6}{n-1} = \frac{a}{2(n-2)} \Rightarrow \frac{2}{n-1} = \frac{s}{2(n-2)} \Rightarrow 7n - 8 - 3 \Rightarrow n - 5$

$From\ (iv)\frac{-x}{a} = \frac{6}{5-1} \Rightarrow \frac{x}{a} = \frac{6}{4} = \frac{3}{2} \Rightarrow x = \frac{3a}{2}\ldots(vi)$

Substitute x values in equally (i)

$S_{C_1}(a)57\left[\frac{39}{2}\right] = 240$

$a^5 = 32 \Rightarrow a^5 = 2^5$
$\therefore a = 2$
Substitute $a = 2$ in equation (vi)
$\Rightarrow x = \frac{6}{2} = 3$ $\therefore a = 2, x = 3, n = 5$

Practice questions:

6) The coefficient of r^{th}, $(r+1)^{th}$ and $(r+2)^{rd}$ term is the expansion of $(1+x)^n$ are in A.P then ST $n^2 - (4r+1)n + 4r^2 - 2 = 0$

7) If n is positive integer prove that $\sum_{r=1}^{n} r^3\left(\frac{n_{c_r}}{n_{c_{r-1}}}\right)^2 = \frac{n(x-1)^2(x+2)}{12}$

8) If the coefficient of x^{10} in the expansion of $\left(ax^2 + \frac{1}{bx}\right)^{11}$ is equal to the coefficient of x^{-10} in the expansion of $\left(ax = \frac{1}{bx^2}\right)^{11}$ and the relation between a and b are real numbers

17. సర్కారియా కమిషన్
- కేంద్రప్రభుత్వం 1983, జూన్ 9న రంజిత్‌సింగ్ సర్కారియా ఆధ్వర్యంలో ఒక ఉన్నతస్థాయి కమిషన్‌ను ఏర్పాటు చేసింది. కేంద్ర, రాష్ర్టాల మధ్య సంబంధాల పునఃపరిశీలన దీని ముఖ్య ఉద్దేశం. ఈ కమిషన్ తన నివేదికను 230 సిఫారసులతో 1987, అక్టోబర్ 27న సమర్పించింది.

18. ఆర్థిక సంఘం
- 280, 281 అధికరణలు ఆర్థిక సంఘం గురించి వివరిస్తున్నాయి. ప్రతి ఐదేండ్లకోసారి రాష్ట్రపతి ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేస్తారు. ఇది కేంద్ర, రాష్ర్టాల మధ్య ఆదాయ వనరుల పంపిణీ విషయంలో రాష్ట్రపతికి తగిన సిఫారసులు చేస్తుంది.

19. అంతర్రాష్ట్ర మండలి
- నిబంధన 263 ప్రకారం అంతర్రాష్ట్ర మండలి ఏర్పాటయ్యింది. దీన్ని 1990, మే 28న రాష్ట్రపతి ఏర్పాటు చేశారు. రాష్ర్టాల మధ్య సమన్వయం లేదా సమానత్వం సాధించడం దీని లక్ష్యం.


20. నీతి ఆయోగం
- ప్రణాళిక సంఘాన్ని రద్దుచేసి దాని స్థానంలో 'నీతి ఆయోగ్' (NITI Ayog- National Institution of Transforming India Ayog)ను 2015, జనవరి 1 నుంచి అమల్లోకి తెచ్చారు. పేదరిక నిర్మూలన, అసమానతల తొలగింపు దీని లక్ష్యాలు. నీతి ఆయోగ్‌కు చైర్మన్‌గా ప్రధానమంత్రి వ్యవహరిస్తారు.

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

హైకోర్టు నిర్మాణం, విధులను వివరించే అధికరణలు?





ధరావత్ సైదులు నాయక్
జూనియర్ లెక్చరర్
పుల్కల్
సంగారెడ్డి జిల్లా

2 మార్కుల ప్రశ్నలు-జవాబులు

కేంద్రప్రభుత్వం

1. ప్రధాన మంత్రి నియామకం
- లోక్‌సభలో మెజారిటీ పార్టీ లేదా గ్రూపు నాయకుడిని ప్రధానమంత్రిగా రాష్ట్రపతి నియమిస్తారు. కేంద్రప్రభుత్వ వాస్తవ కార్యనిర్వహణ అధిపతి ప్రధానమంత్రి.

2. కేంద్ర మంత్రిమండలి నిర్మాణం గురించి రాయండి?
- కేంద్ర మంత్రిమండలిలో మూడు రకాల మంత్రులు ఉంటారు.
  1) క్యాబినెట్ మంత్రులు
  2) డిప్యూటీ మంత్రులు
  3) స్టేట్ మంత్రులు

3. మంత్రిమండలి అర్హతలు
- మంత్రులుగా నియమితులయ్యేవారు కింది అర్హతలను కలిగి ఉండాలి. అవి..
  1) పార్లమెంట్ ఉభయసభల్లో ఒకదానిలో సభ్యత్వం కలిగి ఉండాలి.
  2) ఒకవేళ సభ్యత్వం లేనట్లయితే కార్యాలయంలో విధులు చేపట్టిన ఆరునెలల్లోపు పార్లమెంట్ ఉభయ సభల్లో ఏదో ఒకదానికి ఎన్నిక కావాలి.

4. సమష్టి బాధ్యత అంటే ఏమిటి?
- పార్లమెంటరీ ప్రభుత్వ లక్షణాల్లో అత్యంత ప్రధానమైనదే సమష్టి బాధ్యత. ఈ నియమాన్ని బ్రిటిష్ రాజ్యాంగం నుంచి స్వీకరించారు. అధికరణ 75(3) ప్రకారం మంత్రిమండలి లోక్‌సభకు సమష్టి బాధ్యత వహిస్తుంది.

5. కోరం అంటే?
- సభ సమావేశాల నిర్వహణకు కావాల్సిన కనీస సభ్యుల హాజరు సంఖ్యయే కోరం. అంటే 1/10వ వంతు అని అర్థం. సభలో కోరం ఉంది/లేనిది నిర్ధారించే అధికారం స్పీకర్ లేదా చైర్మన్‌కు ఉంటుంది.

6. సమావేశాలు
- పార్లమెంట్ సమావేశాల తేదీ, సమయాలు రాష్ట్రపతి ద్వారా నిర్ణయించబడుతాయి. పార్లమెంట్ ఏడాదికి మూడుసార్లు సమావేశమవుతుంది.
  1) ఫిబ్రవరి-మార్చి - బడ్జెట్ సమావేశాలు
  2) నవంబర్-డిసెంబర్ - శీతాకాల సమావేశాలు
  3) జూలై-ఆగస్టు - వర్షాకాల సమావేశాలు

7. స్పీకర్
- స్పీకర్ పదవిని.. బ్రిటీష్ కామన్ సభ స్పీకర్ పదవిని దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేశారు. లోక్‌సభ సభ్యులు తమలో ఒకరిని స్పీకర్‌గా ఎన్నుకుంటారు. స్పీకర్ గురించి 93-97 అధికరణలు వివరిస్తున్నాయి.

8. రాజ్యసభ నిర్మాణం
- నిబంధన 80 రాజ్యసభ ఏర్పాటు గురించి తెలియజేస్తుంది. రాజ్యసభను ఎగువసభ, పెద్దల సభ, శాశ్వత సభ అని అంటారు. దీని గరిష్ఠ సభ్యుల సంఖ్య 250. ప్రస్తుతం 245 మంది సభ్యులు ఉన్నారు.

9. లోక్‌సభ నిర్మాణం
- ప్రజల సభ అని పిలిచే లోక్‌సభలో గరిష్ఠంగా 552 మంది సభ్యులు ఉంటారు. ప్రస్తుతం 545 మంది సభ్యులు ఉన్నారు. ఆంగ్లో ఇండియన్ తెగకు చెందిన ఇద్దరిని రాష్ట్రపతి నియమిస్తారు.

10. లోక్‌సభ సభ్యుల అర్హతలు
- లోక్‌సభ సభ్యులుగా పోటీచేసే వ్యక్తులు కింద తెలిపిన అర్హతలను కలిగి ఉండాలి.
  1) భారత పౌరుడై ఉండాలి.
  2) 25 ఏండ్ల వయస్సు పూర్తిచేసుకుని ఉండాలి.
  3) పార్లమెంట్ నిర్ణయించిన ఇతర అర్హతలు ఉండాలి.

11. రాజ్యసభ సభ్యుల అర్హతలను తెల్పండి?
  1) భారత పౌరసత్వాన్ని కలిగి ఉండాలి.
  2) 30 ఏండ్లు నిండి ఉండాలి.
  3) పార్లమెంట్ ఎప్పటికప్పుడు నిర్ణయించే ఇతర అర్హతలను కలిగి ఉండాలి.

12. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల అర్హతలను గురించి రాయండి?
- సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు కావాల్సిన అర్హతలు..
  1) భారత పౌరుడై ఉండాలి.
  2) ఏదైనా హైకోర్టులో ఐదేండ్లు న్యాయమూర్తిగా పనిచేసి ఉండాలి. లేదా
  3) ఏదేని హైకోర్టులో పదేండ్లు న్యాయవాదిగా పనిచేసి ఉండాలి.
  4) రాష్ట్రపతి దృష్టిలో ప్రముఖ ధర్మశాస్త్రవేత్త అయి ఉండాలి.

13. కోర్ట్ ఆఫ్ రికార్డ్
- దేశ అత్యున్నత న్యాయస్థానం కోర్ట్ ఆఫ్ రికార్డ్‌గా పనిచేస్తుంది. అంటే తీర్పులు నమోదు చేయబడి, భద్రపర్చబడతాయి. దీన్నే కోర్ట్ ఆఫ్ రికార్డ్ అంటారు.

INTER SPECIAL
Sr. CIVICS

14. న్యాయ సమీక్షాధికారం అంటే ఏమిటి?
- న్యాయసమీక్షాధికారానికి పుట్టినిల్లు అమెరికా దేశం. శాసన సభలు రూపొందించే చట్టాలు రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉంటే అవి చెల్లవని న్యాయస్థానాలు కొట్టివేయడాన్ని న్యాయ సమీక్షాధికారం అంటారు.

15. హైకోర్టు న్యాయమూర్తుల అర్హతలు
- హైకోర్టు న్యాయమూర్తులుగా నియమించబడేవారు కింది అర్హతలను కలిగి ఉండాలి.
  1) భారత పౌరుడై ఉండాలి.
  2) ఏదైనా ఒక న్యాయ కార్యాలయంలో పదేండ్లు పనిచేసి ఉండాలి.
  3) ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ హైకోర్టుల్లో వరుసగా పదేండ్లు న్యాయవాదిగా పనిచేసి ఉండాలి.

16. హైకోర్టుకు ఉన్న ఏవైనా మూడు పరిపాలన విధులను రాయండి?
  1) కింది కోర్టుల సమాచారాన్ని తెప్పించుకోవడం
  2) ఒక కేసుని ఒక కోర్టు నుంచి మరో కోర్టుకు బదిలీ చేయడం
  3) కింది న్యాయస్థానాలకు సంబంధించిన దస్త్రాలు, రికార్డులను పరిశీలించడం

17. హైకోర్టు
- రాష్ట్రస్థాయి న్యాయవ్యవస్థలో హైకోర్టు అత్యున్నతమైనది. 214-231 వరకుగల అధికరణలు హైకోర్టు నిర్మాణం, విధులను గురించి వివరిస్తున్నాయి. ప్రస్తుతం దేశంలో 24 హైకోర్టులు ఉన్నాయి.

రాష్ట్రప్రభుత్వం

1. గవర్నర్ నియామకం గురించి రాయండి?
- రాష్ట్రప్రభుత్వ రాజ్యాంగబద్ధమైన అధిపతి గవర్నర్. 155 అధికరణ ప్రకారం గవర్నర్‌ను రాష్ట్రపతి నియమిస్తాడు. ఈ విషయంలో రాష్ట్రపతి ప్రధానమంత్రి సలహాను పాటిస్తారు.

2. గవర్నర్ విచక్షణాధికారాలు?
  1) ముఖ్యమంత్రిని ఎంపిక చేయడం
  2) రాష్ట్ర మంత్రిమండలిని తొలగించడం
  3) శాసనసభను రద్దుచేయడం
  4) రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టాల్సిందిగా రాష్ట్రపతికి సలహా ఇవ్వడం

3. రాష్ట్ర కార్యనిర్వహణ శాఖ
- రాష్ట్రప్రభుత్వ కార్యనిర్వహణ అధికారాలన్నీ గవర్నర్ ఆధీనంలో ఉంటాయి.
  1) ముఖ్యమంత్రిని నియమిస్తాడు.
  2) ముఖ్యమంత్రి సలహా మేరకు మంత్రులను నియమిస్తాడు.

4. గవర్నర్ శాసనసభ్యాణ అధికారాలు ఏవేనా రెండు రాయండి.
  1) గవర్నర్ శాసనసభను సమావేశపరుస్తాడు. వాయిదా వేస్తాడు. శాసనసభను రద్దు చేస్తాడు.
  2) శాసనమండలిలో 1/6వ వంతు సభ్యులను నామినేట్ చేస్తాడు.

5. ముఖ్యమంత్రి
- రాజ్యాంగంలోని 163, 164 అధికరణలు ముఖ్యమంత్రి పదవిని గురించి తెలుపుతాయి. 164 అధికరణ ప్రకారం గవర్నర్ రాష్ట్ర శాసన సభలో మెజార్టీ పార్టీ లేదా గ్రూపు నాయకుడిని ముఖ్యమంత్రిగా నియమిస్తాడు.

6. రాష్ట్ర మంత్రిమండలి నిర్మాణం గురించి రాయండి?
  1) ముఖ్యమంత్రి 2) క్యాబినెట్ మంత్రులు
  3) రాష్ట్రమంత్రులు

7. విధానసభ నిర్మాణాన్ని తెల్పండి?
- విధానసభను అసెంబ్లీ అని అంటారు. ప్రతి రాష్ర్టానికి ఒక విధానసభ ఉంటుంది. విధాన సభ సభ్యుల సంఖ్య కనీసం 60, గరిష్ఠంగా 500కు మించరాదు. తెలంగాణ విధానసభ సభ్యుల సంఖ్య 119. విధానసభ సభ్యులను ఎమ్మెల్యేలు అంటారు.

8. విధానసభ సభ్యుల అర్హతల గురించి రాయండి?
- విధానసభ సభ్యులుగా పోటీచేసే అభ్యర్థి కింద తెలిపిన అర్హతలను కలిగి ఉండాలి.
  1) భారత పౌరుడై ఉండాలి.
  2) 25 ఏండ్ల వయస్సు కలిగి ఉండాలి.
  3) లాభాన్నిచ్చే పదవిలో ఉండరాదు.
  4) పార్లమెంట్ నిర్ణయించే ఇతర అర్హతలను కలిగి ఉండాలి.

నోట్: ఒక వ్యక్తి ఏకకాలంలో పార్లమెంట్ ఉభయసభల్లోనూ లేదా రాష్ట్ర శాసనసభలో సభ్యుడిగా ఉండరాదు.

9. శాసనసభ స్పీకర్
- శాసనసభ కార్యకలాపాల నిర్వహణ కోసం విధానసభ సభ్యులు తమలో ఒకరిని స్పీకర్‌గా ఎన్నుకుంటారు. స్పీకర్ సభను హుందాగా నిర్వహిస్తాడు. శాసనసభ తీర్మానం ద్వారా అతడిని తొలగించవచ్చు.

10. శాసనమండలి/విధాన పరిషత్తు
- విధాన పరిషత్తు అనేది ఎగువ సభ దేశంలో 7 రాష్ర్టాల్లో విధాన మండలి ఉంది. అవి 1) తెలంగాణ 2) బీహార్ 3) ఉత్తరప్రదేశ్ 4) కర్ణాటక 5) మహారాష్ట్ర 6) ఆంధ్రప్రదేశ్ 7) జమ్ముకశ్మీర్

11. విధాన పరిషత్తు సభ్యుల అర్హతలను తెల్పండి?
  1) భారతీయ పౌరసత్వం ఉండాలి.
  2) 30 ఏండ్ల వయస్సు నిండి ఉండాలి.
  3) పార్లమెంట్ కాలానుగుణంగా నిర్ణయించే ఇతర అర్హతలను కలిగి ఉండాలి.

12. విధాన పరిషత్తు నిర్మాణాన్ని తెల్పండి?
  1) 1/3వ వంతు స్థానిక సంస్థల సభ్యులు (ఎంపీటీసీ, జడ్పీటీసీ, కౌన్సిలర్, కార్పొరేటర్)
  2) 1/3వ వంతు శాసనసభ్యులు (ఎమ్మెల్యే)
  3) 1/12వ వంతు ఉపాధ్యాయులు
  4) 1/12వ వంతు పట్టభద్రులు
  5) 1/6వ వంతు గవర్నర్ నామినేట్ చేస్తారు.

13. కేంద్ర జాబితాపై ఒక నోట్ రాయండి?
- జాతీయ ప్రయోజనాలు కలిగిన అంశాలు కేంద్ర జాబితాలో ఉంటాయి. వీటిపై శాసనాలు రూపొందించే అధికారం పార్లమెంట్‌కు ఉంది. రాజ్యాంగం ప్రారంభంలో ఇవి 97 అంశాలు ఉండేవి. ప్రస్తుతం 99 ఉన్నాయి. ఉదా: ద్రవ్యం, బ్యాంకింగ్, నాణేలు, రైల్వేలు, తంతితపాలా మొదలైనవి.

14. రాష్ట్ర జాబితా
- ప్రాంతీయ ప్రయోజనాలు కలిగిన అంశాలు రాష్ట్రజాబితాలో ఉంటాయి. వీటిపై శాసనాలను తయారుచేసే అధికారం పార్లమెంట్‌కు, రాష్ట్రశాసనసభలకు ఉంది. ఇవి ప్రారంభంలో 66 అంశాలు ఉండేవి. ప్రస్తుతం 61 ఉన్నాయి.
  ఉదా: వ్యవసాయం, పోలీసు, శాంతిభద్రతలు మొదలైనవి.

15. ఉమ్మడి జాబితా
- ఉమ్మడి జాబితాను రాజ్యాంగ నిర్మాతలు ఆస్ట్రేలియా రాజ్యాంగం నుంచి స్వీకరించారు. కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితాల్లో పేర్కొనని అంశాలు ఉమ్మడి జాబితాలో ఉన్నాయి. వీటిపై శాసనాలు రూపొందించే అధికారం పార్లమెంటుకు, రాష్ట్ర శాసనసభలకు ఉంది.
  ఉదా: విద్య, వివాహం, విడాకులు, తూనికలు, కొలతలు మొదలైనవి.

16. అవశిష్ట అంశాలు
- అవశిష్ట అంశాలను కెనడా రాజ్యాంగం నుంచి స్వీకరించారు. ఒక అంశం అవశిష్ట అంశమా! కాదా! అని నిర్ధారించే అధికారం సుప్రీంకోర్టుకు ఉంది. వీటిపై పార్లమెంట్‌కు మాత్రమే శాసన అధికారం ఉంది.
  ఉదా: అంతరిక్ష యానం.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

తిమ్మాపూర్ రూరల్: మండలంలోని ఎల్ఎండీ కాలనీలో గల ఎస్‌బీఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థలో ఉచిత శిక్షణా కోర్సుల కోసం ఉమ్మడి కరీంనగర్ జిల్లా (సిరిసిల్ల, పెద్దపల్లి, జగిత్యాల, కరీంనగర్)కు చెందిన ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ దత్తాద్రి తెలిపారు. రిఫ్రిజిరేటర్ అండ్ ఏయిర్ కండీషన్ 30 రోజులు, కంప్యూటర్ హార్డ్‌వేర్ అండ్ నెట్‌వర్కింగ్ 45 రోజుల శిక్షణ కొరకు పురుష అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అలాగే దివ్యాంగులకు వారు ఎంచుకున్న రంగంలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు 18–35 సంవత్సరాల మధ్య వయస్సు వారై, తెల్లరేషన్ కార్డు కలిగి, గ్రామీణ ప్రాంతాలకు చెంది, 10వ తరగతి విద్యార్హత కలిగి ఉండాలన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు 10వ తరగతి మెమో, తెల్లరేషన్ కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్‌లు, 5పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో సంస్థ కార్యాలయంలో సంప్రదించాలని, శిక్షణ కాలంలో అభ్యర్థులకు ఉచిత భోజన, వసతులు కల్పించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 9949448157, 9849411002నంబర్లలో సంప్రదించాలని కోరారు.

■ భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు
■ డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ

ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తా


డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న మంత్రి హరీశ్‌రావు

కలెక్టరేట్: తెలంగాణ రాష్ట్ర టెక్నికల్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భారీ నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. మంగళవారం హైదరాబాద్ మినిస్టర్స్ క్వార్టర్స్, బంజారాహిల్స్‌లోని తన నివాసంలో తెలంగాణ రాష్ట్ర టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా శాఖ సిబ్బంది మంత్రిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ డైరీ, క్యాలెండర్‌లను మంత్రి ఆవిష్కరించి మాట్లాడారు. టెక్నికల్ ఉద్యోగులకు ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకు రావాలన్నారు. వాటిని పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఇంజినీరింగ్, ఐబి., పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ తదితర శాఖలకు చెందిన టెక్నికల్ సిబ్బంది ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరించారు. ముఖ్యంగా టెక్నికల్ సిబ్బంది సర్వీస్ రూల్స్‌లో మార్పు చేయాలనీ, మద్రాస్ రూల్స్ ఇప్పటికీ రాష్ట్రంలో అమలవుతూ ఉద్యోగులకు ప్రమోషన్లలో ఇబ్బంది నెలకొంటుందని చెప్పారు. కార్యక్రమంలో టీటీఓఏ రాష్ట్ర అధ్యక్షుడు కె.వెంకటరాజారెడ్డి, చైర్మన్ ఆర్.వెంకటయ్య, చీఫ్ అడ్వైజర్ స్వర్గం హరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.వెంకటరత్నం, రాష్ట్ర సహ అధ్యక్షుడు ఈ.రమేశ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.డీ.రియాజ్ అలీ, జిల్లా శాఖ అధ్యక్షుడు కె.నాగరాజు, కార్యదర్శి ఎండీ .మహమూద్అలీ, ఇతర జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CLASSIFIED — WANTED / HEALTH CARE / REAL ESTATE / TO-LET / BUSINESS OFFER / EDUCATION

WANTED

★మా పుల్లెల హాస్పిటల్‌లో పనిచేయుటకు అనుభవం గల Marketing Boys (Degree &Two Wheelar) రిసెప్షనిస్ట్ (Female,Degree & కంప్యూటర్ నాలెడ్జ్) అనుభవం గల ల్యాబ్ టెక్నిషియన్ (MLT) స్వయంగా సంప్రదించండి: సుభాష్‌నగర్ , కరీంనగర్.
NTK-191487

★సొంత కంప్యూటర్ గల వారికి గొప్ప అవకాశం. ఇంటి దగ్గరే వుంటూ Vehicle Insu., form filling (Part/Full time) Work చేస్తూ నె|| 9000 నుండి 19000/- వరకు సంపాదన. Cont: Prime Tech. 9502174920.
NT-195244

★నిరుద్యోగులకు అద్భుత అవకాశం పెట్టుబడి లేకుండా నెలకు లక్షరూపాయలు సంపాదించాలని బలమైన కోరిక తపన కలవారికి ఉచితంగా ట్రైనింగ్ ఇవ్వబడును. సంప్రదించండి. Dream Life India.biz, Laxmi Bhavani, Cell:8008602892
NTK-191489

★జాబ్ గ్యారంటీ: మీ జిల్లాలలో నూతనంగా ప్రారంభించిన కం||లో పనిచేయుటకు సూ||వైజర్స్, హెల్పర్స్, ప్యాకర్స్, ITI ఆల్ ట్రేడర్స్, ఇన్‌చార్జస్, జీ: 18,000/- - 24,000/- రూం+భో|| ఫ్రీ Age: 18-35, 5th - డిగ్రీ. Ph: 9703417043/ 8367642170
NT-180

★ MNC కంపెనీలో పనిచేయుటకు Male & Female కావలెను. Q: 10+2 to P.G వరకు. Ph: 9030356024 EMail: pragathiinfotech0703@gmail.com
NT-195337

★ఫైనాన్స్ కంపెనీలలో సీనియర్ / జూనియర్ అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, సూపర్‌వైజర్స్, డేటా ఎంట్రీ, కలక్షన్ బాయ్స్ కావలెను. జీతం: 17,500/– to 24000/– రూం+భోజనం ఫ్రీ, Q:10th to Degree, బైక్ సౌకర్యం, M/F కావలెను. ఫోన్:7901537201, 7901537128.
NLG-10606

అర్జెంటుగా కావలెను

★మీ జిల్లాలలో మాకు ఉన్న కంపెనీలలో పని చేయుటకు సూ||వైజర్స్, హెల్పర్స్, ప్యాకింగ్ బాయ్స్, టీం లీడర్స్, Q: 5th నుండి 10th, ITI, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, స్త్రీ/పు, జీ: 18K to 24K, రూం+భో|| ఫ్రీ. అనుభవం అవసరం లేదు. Ph : 9502428163/ 7793973822.
NT-189828

ఉద్యోగ ప్రకటన

★ఉద్యోగాలు: Govt. Reg. సంస్థలో మీ సొంత మండలాల్లో D.O. ఉద్యోగాలకై 10th to డిగ్రీ స్త్రీలు/పురుషులు కావలెను. జీతం: 10వేలు ఉద్యోగం గ్యారంటీ వెంటనే ఫోన్/మీ పూర్తి అడ్రస్ SMS చేయండి శ్రీబాలాజి గ్రూప్స్. హన్మకొండ, Wgl. Cell: 9989452173
NTW-560

OLD AGE HOME



★శ్రీ క్రిష్ణ ఓల్డ్‌ఏజ్ హోం నందు వృద్ధుల సేవ చేయుటకు స్త్రీ/పు||లు కావలెను. మంచి జీతం + ఉచిత వసతి + భోజనం. సంప్రదించగలరు Hydలో. Ph: 9666888934/ 9666888932
NT-194982

ASTROLOTY



★కాల సర్ప, కుజ ఇతర గ్రహ దోషాలు మీజాతకంలో ఉన్నట్లయితే తెలియజేస్తూ ఉచితంగా గ్రహ కుండలి పంపగలరు. మీపేరు పుట్టిన తేది సమయం తెలుపగలరు. సంప్ర|| సెల్ : 9247131753, 9110726586 watsapp
NTK-191324

★ఓంశక్తి జ్యోతిష్యాలయం: వ్యాపారం, ఉద్యోగం, వ్యవసాయం, ప్రేమపెళ్లి సమస్యలు, సంతానం లేనివారికి, మనశ్శాంతి లక్ష్మిశాంతి, ఏ చెడు ప్రయోగాలకైన పరిష్కారం చూపబడును. Ph: 9848455863
NT-195332

బిజినెస్ ఆఫర్



★ఇంట్లో గ్యాస్ వాడే ప్రతి కుటుంబం పెట్టుబడి లేకుండా వారం వారం 10 వేలు ఆదాయం జీవితాంతం పొందే అవకాశం. స్త్రీలు, LIC, సహారా ఏజెంట్స్, నిరుద్యోగులు, నెట్‌వర్క్ లీడర్స్, రిటైర్డ్ ఎంప్లాయిస్,స్టూడెంట్స్. సంప్ర|| సెల్:9553727831,9533722921
NTK-191486

★Smart Phone ఉన్నవారు Copy to Currency బిజినెస్ చేస్తూ ఆదాయం సంపాదించుకునే అవకాశం ఉద్యోగులకు MLM మార్కెటింగ్‌లో అనుభవం గల వారికి మంచి అవకాశం. సెల్: 9030423869.
NTW-11566

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు


సామూహిక సత్యనారాయణ స్వామి వత్రాల్లో పాల్గొన్న భక్తులు

ముస్తాబాద్: మండలంలోని తెర్లుమద్ది గ్రామంలో గుట్టపై వెలసిన శ్రీగాయత్రి మాత శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయంలో మంగళవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. వేదపండితులు భాగ్యరెడ్డి స్వామి, గాయత్రి రాజయరాంస్వామి ఆధ్వర్యంలో నిర్వహించగా 16 దంపతులు పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ రాయపురాజు లక్ష్మణ్‌రావు (రాజు) ఆలయ కమిటీ సభ్యులు, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

9న సుబ్రహ్మణ్యస్వామి మహాయాగం

ఈనెల 9న గాయత్రి దేవాలయంలో 108 యజ్ఞ కుండములతో సుబ్రహ్మణ్యస్వామి మహాయాగం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. మహాయాగంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యు పేర్కొన్నారు. గ్రామంలోని యువజన సంఘాల సభ్యులు మాలాధారణ ధరించారు. యాగంలో పాల్గొనే భక్తులు రూ.251 చెల్లించాలని ఆలయ కమిటీ తెలిపింది.

‘పార్టీ బలోపేతానికి కృషి చేయాలి’


మాట్లాడుతున్న బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కైలాస్ విజయ్ వర్గీయ

వేములవాడ, నమస్తే తెలంగాణ: పార్టీని బలోపేతానికి బూత్ కమిటీ కన్వీనర్లు కృషి చేయాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మధ్యప్రదేశ్ ఎమ్మెల్యే కైలాస్ విజయ వర్గీయ అన్నారు. మంగళవారం పట్టణంలోని రెండో బైపాస్ రహదారిలో గల ఓ ఫంక్షన్ హాల్‌లో బూత్ కమిటీ కన్వీనర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ప్రతిఒక్కరూ కృషిచేయాలన్నారు. కేంద్రం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లాలన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనోహర్‌రెడ్డి, మాజీ ఎంపీ జగ్గారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆది శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, జిల్లా ఇన్‌చార్జి రావుల రాం నాథ్, జిల్లా ఉపాధ్యక్షుడు యాచమనేని శ్రీనివాసరావు, కూరగాయల శ్రీశైలం, పట్టణాధ్యక్షుడు జంగం రాజేందర్, బూత్ కమిటీ కన్వీనర్లు, కో కన్వీనర్లు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షన్‌లో ఆదర్శంగా నిలవాలి



మాట్లాడుతున్న మున్సిపల్ కౌన్సిలర్ సయ్యద్ తస్లీం

- మున్సిపల్ కౌన్సిలర్ తస్లీం
- 19వ వార్డులో అవగాహన సదస్సు

సిరిసిల్లటౌన్ : స్వచ్ఛ సర్వేక్షన్‌లో వార్డును ఆదర్శంగా నిలపడంలో ప్రజలు సహకరించాలని మున్సిపల్ కౌన్సిలర్ సయ్యద్ తస్లీం పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని 19వ వార్డులోని మార్కెట్‌యార్డు ఆవరణలో మంగళవారం స్థానిక మహిళ సంఘాల సభ్యులకు స్వచ్ఛ సర్వేక్షన్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కౌన్సిలర్ తస్లీం మాట్లాడుతూ జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకింగ్‌లో గతేడాది సిరిసిల్ల మున్సిపల్‌కు స్థానం లభించిందని తెలిపారు. అధికారుల కృషికి ప్రజల సహకారం తోడవడంతోనే అవార్డును సాధించుకోగలిగామన్నారు. 2018కి గాను నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకింగ్‌లో మరోసారి చోటు సాధించేందుకు మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రోడ్లపై చెత్తపోయకుండా సిబ్బందికి చెత్తను అందించి సహకరించాలన్నారు. పరిసరాల శుభ్రతను బాధ్యతగా తీసుకోవాలని కోరారు. మెప్మా సిబ్బంది సూర్యతేజ, సరస్వతి, రాజమణి, మహాలక్ష్మి, నవ్య, శిరీష పాల్గొన్నారు.

'సీపీఎస్‌ను రద్దు చేయాలి'



మాట్లాడుతున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు

- పాత విధానాన్ని అమలు చేయాలి

ఇల్లంతకుంట : నూతన సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత విధానాన్ని అమలు చేయాలని ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘం జి ల్లా అధ్యక్షుడు హరికృష్ణా రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతన సీపీఎస్ విధానం ఉద్యోగుల పాలిట శాపంగా మారిందన్నారు. ఈ విధానం వల్ల ఉద్యోగులు దుర్భరమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నారన్నారు. పలు కారణాల వల్ల మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు రక్షణ లేకపోవడం వల్ల వారి కుటుంబాలు నేడు రోడ్డున పడ్డాయన్నారు. ఉద్యోగులకు రక్షణ లేని సీపీఎస్ విధానం రద్దు కోసం 2017 ఫిబ్రవరి 19 కలెక్టరేట్ ముందు సంకల్ప దీక్ష చేశామని, డిసెంబర్ 13న వేములవాడ నుంచి సిరిసిల్ల కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేసి నిరసన తెలిపామన్నారు. 2018వ సంవత్సరాన్ని సీపీఎస్ ఉద్యమ సంవత్సరంగా ప్రకటిస్తున్నామని, ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర సహా అధ్యక్షుడు రామంచ రవీందర్, జిల్లా నాయకులు లెంకల జయక్రిష్ణ, వంశీక్రిష్ణ, రాజమల్లు, లక్ష్మన్, రాముతో పాటు తదితరులు పాల్గొన్నారు.

వారోత్సవాలను జయప్రదం చేయాలి



మాట్లాడుతున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

ముస్తాబాద్ : పూలే జయంతి వారోత్సవాలను జయప్రదం చేయాలని టీఎస్ యూటీఎఫ్, బీటీఎఫ్, ఎంఎస్‌టీఎఫ్, బోధి ఎడ్యుకేషనల్ సొసైటీ జిల్లా నాయకులు మార్యాడి గంగరాజు, పాకాల శంకర్‌గౌడ్ పిలుపునిచ్చారు. దేశంలో తొలిసారి బాలికల పాఠశాలలు స్థాపించి బాలికా విద్య ఆవశ్యకతను చాటిన మానవతా మూర్తి సావిత్రీ బాయి పూలే అని కొనియాడారు. మండల కేంద్రంలో మంగళవారం వివిధ పాఠశాలల్లో జనవరి 3 నుండి 7 వరకు పూలే జయంతి వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఉపాధ్యాయ సంఘాలను కోరారు. వారు మాట్లాడుతు ఆమె జీవిత చరిత్రను నేటి విద్యార్థులకు ఉపన్యాస, వ్యాస రచన, వివిధ పోటీలు నిర్వహించి, స్ఫూర్తి కలిగించేందుకు కృషిచేయాలన్నారు. కర్రె బాబు, కనుకుంట్ల మధు, అంబటి రమేశ్, పరకా ల రవీందర్, కుంట విశ్వనాథ్, చేర్యాల ప్రభాకర్, అంకూరి శంకర్‌ను నిర్వహణ ఇన్‌చార్జులుగా నియమించారు.

బహిరంగ మూత్ర విసర్జన చేశారని

ఐదుగురికి జరిమానా

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, నమస్తేతెలంగాణ : బహిరంగ మూత్ర విసర్జన చేసిన వ్యక్తులకు మున్సిపల్ అధికారులు జరిమానాలు విధించారు. మంగళవారం స్థానిక చేపల మార్కెట్ వద్ద ఇద్దరు వ్యక్తులు బహిరంగ మూత్ర విసర్జన చేయడం అధికారుల దృష్టికి వచ్చింది. వెంటనే వారిని పట్టుకుని తలా రూ. 50ల చొప్పున జరిమానా విధించారు. అదే స్ఫూర్తితో పట్టణంలో తనిఖీలు చేస్తుండగా కార్గిల్ లేక్ వద్ద ఒకరు, కొత్త బస్టాండ్ వద్ద ఇద్దరు బహిరంగంగా మూత్ర విసర్జన చేస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని జరిమానాలు విధించారు. మొత్తం అయిదుగురికి తలా యాభై రూపాయల చొప్పున జరిమానా విధించడం సంచలనం సృష్టించింది.

రగుడులో దళితుల భూమి రీసర్వే



సర్వే నిర్వహిస్తున్న ఏడీ

సిరిసిల్ల రూరల్ : సిరిసిల్ల మండలం రగుడులో దళితులకు కేటాయించిన స్థలంలో మంగళవారం అధికారులు సర్వే నిర్వహించారు. 22 రోజుల నుంచి కలెక్టరేట్ ఎదుట రిలే నిరాహారదీక్ష చేస్తున్న విషయం తెలిసిందే. ఎట్టకేలకు అధికారులు స్పందించారు. ఈమేరకు డీఆర్‌వో శ్యాంప్రసాద్ లాల్ ఆదేశాలతో జిల్లా సర్వేయర్ ఏడీ శ్రీనివాస్ తన బృందంతో విచారణ చేశారు. 1979లో సర్వే నంబర్ 1307లో 5.04 ఎకరాల్లో 2.32 ఎ కరాలను రగుడులోని 20 మందికిపైగా దళిత కుటుంబాలకు అప్పటి ప్రభుత్వం అందించింది.ఈ భూముల్లో కోళ్ల ఫారం యూనిట్లు పెట్టుకొని స్వయం ఉపాధి పొందారు. బ్యాంకుల్లో భూముల పట్టాలను తనఖాగా పెట్టుకున్నారు. వేముల లక్ష్మీరాజం అనే వ్యక్తి గతంలో ప్రభుత్వానికి తన భూమి ఇవ్వగా, ప్రస్తుతం తనకు 15 గుంటల భూమి ఉందంటూ ఒత్తిడి చేయడంతో రగుడుకు చెందిన దళితులు తమకు న్యాయం చేయాలంటూ రిలే దీక్షకు దిగారు. మంగళవారం 1302 సర్వే నంబర్లలో అధికారులు సర్వే నిర్వహించారు. ఉన్నతాధికారులకు రిపోర్టు ఇస్తామని డీఐ శ్రీనివాస్ తెలిపారు.

క్యాలెండర్, పోస్టర్ ఆవిష్కరణ



సిరిసిల్ల టౌన్ : క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న డీఈఓ



బద్దెనపల్లిలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ టీఎస్ నాయకులు

సిరిసిల్లటౌన్ : ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన సంవత్సరం క్యాలెండర్లను మంగళవారం జిల్లా విద్యాధికారి రాధాకిషన్ ఆవిష్కరించారు. తెలంగాణ టీచర్స్ ఫెడరేషన్, టీపీటీఎఫ్, ఎస్టీయూ, టీపీయూఎస్, ఉపాధ్యాయ సంఘాల క్యాలెండర్లను మంగళవారం జిల్లా విద్యాధికారి తన కార్యాలయ ఆవరణలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెన్నమనేని రాంచందర్‌రావు, పాతూరి మహేందర్‌రెడ్డి, దోర్నాల భూపాల్‌రెడ్డి, చిట్యాల ఆనందం, బుర్ర క్రిష్ణప్రసాద్‌గౌడ్, సింగిరెడ్డి బాల్‌రెడ్డి, గసికంటి శ్రీనివాస్, తదితరులున్నారు.

డీఐఈఓను కలిసిన కళాశాల యాజమాన్యాలు

నూతన సంవత్సరం 2018ను పురస్కరించుకుని జిల్లా ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యం నాయకులు మంగళవారం జిల్లా ఇంటర్ విద్యాధికారి రాంచందర్‌ను కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వీరిలో జిల్లా అధ్యక్షుడు రంగనాయకుల వెంకన్న, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గడ్డం నర్సయ్య, తదితరులున్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

సిరిసిల్ల రూరల్ : 'హలో మాదిగ. చలో నాగార్జున్ సాగర్ ' అంటూ ఈనెల 6,7 వ తేదీలలో నాగార్జున సాగర్‌లో రాజకీయ శిక్షణ తరగతుల పోస్టర్‌ను మంగళవారం ఎమ్మార్పీఎస్ –టీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బొల్లారం కరుణాకర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ మేరకు తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి లో అంబేడ్కర్ విగ్రహం ఎదుట ఈ పోస్టర్ ఆవిష్కరించారు.

ఈ శిక్షణకు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పొన్నాల నర్సింహులు,చిట్యాల నర్సయ్య, కిషన్, తిరుపతి, బొడ్డు రాజు, తిరుపతి, ప్రశాంత్, మల్లయ్య, రాజేందర్, మల్లయ్య తోపాటు తదితరులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ముస్తాబాద్: సమస్యలు పరిష్కరించాలని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, బొజ్జ గణపయ్య కోరారు. మండలంలోని బందనకల్ గ్రామంలో మంగళవారం నిర్వహించిన మండల స్థాయి ముదిరాజ్ సంఘం కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు పిట్ల రాంగోపాల్ అధ్యక్షన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా నాయకులు హాజరై మాట్లాడారు. సమావేశానికి ముందు జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేశారు. సర్పంచ్ జెల్ల వెంకటస్వామి, చిగురు మధు, రాములు, నరేష్, మండల ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

'జెండా గద్దె కూల్చివేత సరికాదు'

కలెక్టరేట్: సిరిసిల్లలోని నవోదయ పవర్‌లూం కార్మిక సమాఖ్య జెండాను గుర్తుతెలియని వ్యక్తులు కూల్చివేయడాన్ని ఎన్‌పీకేఎస్ అధ్యక్షుడు తాటిపాముల శ్రీనివాస్ ఖండించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రాజీవ్‌నగర్, ముష్టిపల్లి గ్రామంలో జెండా గద్దెను కూల్చివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను కోరారు.

అడ్డా స్థలం కేటాయించాలి

- కలెక్టర్‌కు భవన కార్మికుల వేడుకోలు



కలెక్టరేట్ వద్ద భవన నిర్మాణ కార్మికులు

కలెక్టరేట్ : భవన నిర్మాణ కార్మికుల కోసం అడ్డా స్థలం కేటాయించాలని జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్‌కు వారు దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు మంగళవారం కలెక్టరేట్‌లో వినతిపత్రం అందించారు. అనంతరం కలెక్టరేట్ వద్ద భవన నిర్మాణ కార్మికుల జిల్లా అధ్యక్షుడు అక్కెనపెల్లి భాస్కర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో సుమారు 600 మంది భవన నిర్మాణ కార్మికులు నిత్యం కూలీ పనులకు వెళుతుంటారని, కూలీ పనులకు వెళ్లడానికి ముందు మున్సిపల్ కార్యాలయం పక్కన గల రోడ్డుపై వేచి చూస్తామన్నారు. దీంతో అక్కడి దుకాణదారులు, ఆ రోడ్డున వెళ్లే వాహనదారులు తమను నిత్యం రోడ్డుకు అడ్డంగా ఉన్నారంటూ దూషిస్తూ వెళుతున్నారని వాపోయారు. రోడ్డుపై నిలుచున్న తమకు తాగడానికి నీటి సౌకర్యం కూడా లేదని, హోటల్ యజమానులు టీ తాగితేనే నీళ్లు ఇస్తామని మమ్మల్ని చులకనగా చూస్తున్నారని చెప్పారు. దినసరి కూలీకి వెళ్లందే తమ ఇల్లు గడవదని, ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ చాలా బాధలు పడుతున్నామన్నారు. మున్సిపల్ సిబ్బంది కూడా తమను ప్రతిరోజూ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. నిత్యం భవన నిర్మాణాలకే కాకుండా ప్రతి పనికి ఉపయోగపడే మాకు సిరిసిల్లలో స్థలం కేటాయించి ఓ భవన నిర్మాణం చేయాలని కలెక్టర్‌ను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కే మహబూబ్, సత్యంరావు, ప్రశాంత్, మల్లయ్య, విజయ్, ఐలయ్య, కాషమ్మ, లక్ష్మి, దేవయ్య భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.



నెట్‌హౌస్‌లు వస్తున్నయ్..!

- రైతన్నకు మరింత ప్రోత్సాహకంగా ప్రభుత్వం నిర్ణయం
- పాలీహౌస్‌తో పోల్చితే తక్కువ ధరకే అందజేత
- అందుబాటులోకి వస్తే మరింత మందికి ప్రయోజనం
- 2,025 చ.మీ నెట్‌హౌస్‌కు ₹8.50 లక్షలు
- 3965 చ.మీ అయితే ₹ 14.67 లక్షలు
- బీసీలకు 75 శాతం, ఎస్సీ, ఎస్టీల 95 శాతం సబ్సిడీ
- జిల్లాలో ఐదు హెక్టార్ల నెట్‌హౌస్‌ల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్

ఆది నుంచి రైతన్నకు అన్నింటా వెన్నుదన్నుగా నిలుస్తున్న రాష్ట్ర సర్కారు, తాజాగా ఉద్యాన పంటలకు ప్రోత్సాహకంగా మరో నిర్ణయం తీసుకున్నది. ఇతర రాష్ట్రాల్లో సత్ఫలితాలిస్తున్న నెట్‌హౌస్‌లను రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని భావిస్తున్నది. రాష్ట్రంలో ఇప్పటికే అమల్లో ఉన్న పాలీహౌస్‌తో పోల్చితే మరింత ఎక్కువ మంది రైతులకు ప్రయోజనకరంగా ఉండడంతోపాటు తక్కువ ఖర్చుకే అందుబాటులోకి రానుంది. ఇందులో ఎస్సీ, ఎస్టీ 95శాతం, బీసీలకు 75శాతంపై సబ్సిడీపై వర్తించనుండగా, రైతాంగం హర్షం వ్యక్తం చేస్తున్నది.

- కమాన్‌పూర్



కమాన్‌పూర్: రాష్ట్రంలో ఉద్యాన పంటలు సాగు చేసే రైతుల కోసం ప్రభుత్వం మరో తీపి కబురు అందించింది. పాలీహౌస్‌ల మాదిరిగా నెట్‌హౌస్ పథకాన్ని ప్రవేశపెడుతున్నది. ఉద్యానవన పంటలు సాగు చేసే రైతులను ప్రోత్సహించేందుకు ప్రవేశపెట్టిన పాలీహౌస్ పథకం ధనిక రైతులకే ఎక్కువగా ఉపయోగపడడం, ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ సైతం కొంత మందికే చెందడం, పరిమిత సంఖ్యలో రైతులకు మాత్రమే అందించే అవకాశం ఉండడంతో ఎక్కువ మంది ప్రయోజనం పొందలేక పోతున్నారనే వాదనలూ లేకపోలేదు. ఈ పథకం ద్వారా సన్న, చిన్నకారు రైతులకు ఎలాంటి లాభం కలగడం లేదనే విషయాన్ని ప్రభుత్వం సైతం గుర్తించింది. ఈ క్రమంలో ఎక్కువ సంఖ్యలో రైతులకు అతి తక్కువ ఖర్చుకే ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా నెట్‌హౌస్ పథకంవైపు ప్రభుత్వం మొగ్గు చూపింది. పాలీహౌస్‌ను అమలు చేస్తూనే నెట్‌హౌస్‌ను ప్రోత్సహించాలని భావిస్తున్నది.



మరింత మందికి ప్రోత్సాహం

ఎకరం విస్తీర్ణంలో పాలీహౌస్‌ను ఏర్పాటు చేసుకుంటే ₹ 33.76 లక్షల వరకు ఖర్చు అవుతుంది. ఈ క్రమంలో ప్రభుత్వం కొత్తగా తీసుకువస్తున్న నెట్‌హౌస్‌ను 2,025 చదరపు మీటర్లలో ఏర్పాటు చేసుకుంటే ₹ 8.50 లక్షలు, అదే 3965 చదరపు మీటర్లలో పెట్టుకుంటే ₹14.67 లక్షల ఖర్చు అవుతుంది. ఈ లెక్కన పాలీహౌస్‌కు చదరపు మీటరుకు ₹844 నుంచి ₹890 దాకా ఖర్చవుతుండగా, అదే నెట్‌హౌస్ నిర్మాణానికి చదరపు మీటరుకు ₹ 420, 3965 చదరపు మీటర్ల నిర్మాణానికి ₹370 అవుతున్నది. పాలీహౌస్ కింద పరిమిత సంఖ్యలో రైతులకు మాత్రమే అవకాశం ఉండనుండగా, నెట్‌హౌస్ పథకంలో రెండింతలు ఎక్కువగా అవకాశం దొరుకుతుంది. దీనిపై ఉద్యానవన శాఖ ద్వారా సబ్సిడీ అందిస్తున్నది.

ఇతర రాష్ట్రాలో సత్ఫలితాలు..

నెట్‌హౌస్ పథకం గుజరాత్, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లో సత్ఫలితాలు ఇస్తున్నది. కూరగాయలు, పండ్లు సాగు చేస్తూ అధిక దిగుబడులు సాధిస్తుండగా, దీనిపై అధ్యయనానికి కొద్దిరోజుల క్రితం రాష్ట్ర ఉద్యానవన శాఖ అధికారులు వెళ్లి పరిశీలించి వచ్చారు. మన రాష్ట్రంలోనూ ఈ పథకాన్ని ప్రారంభించాలని నిర్ణయించారు. పాలీహౌస్‌తో చూస్తే ఎకరం ప్రతిపాదికన యూనిట్లు మంజూరవడంతో తక్కువ మంది రైతులకు అవకాశం ఉండేది. ఖర్చుతో కూడుకున్న పథకం కావడం, ఆర్థికంగా ఉన్న వారు మాత్రమే ఏర్పాటు చేసుకునే అవకాశం ఉండడంతో గడిచిన రెండేళ్లలో జిల్లా పరిధిలో ఆరుగురు మాత్రమే పాలీహౌస్ పెట్టుకున్నారు. ఈ క్రమంలో ఎక్కువ మంది పేద రైతులను ఉద్యాన పంటలవైపు మళ్లించాలనే ఉద్దేశంతో నెట్‌హౌస్‌ను పథకాన్ని తీసుకువచ్చారు. దీనిలో 2,025 (అర ఎకరం)చదరపు మీటర్లు ఒక యూనిట్‌గా పరిగణిస్తున్నారు. ప్రస్తుతం 5 హెక్టార్లలో (12.5 ఎకరాలు) మంజూరు లభించగా, ఒక యూనిట్ నెట్‌హౌస్ ఏర్పాటుకు ₹ 8.50 లక్షలు ఖర్చవుతుంది. ఎస్సీ, ఎస్టీలకు 95 శాతం సబ్సిడీపై బీసీలకు 75 శాతం సబ్సిడీపై అందించనున్నారు. మొదటి ప్రాధాన్యతగా ప్రస్తుతం ఎస్సీ ఎస్టీ రైతులకు ఇవ్వాలని నిర్ణయించారు.

నిర్మాణం ఇలా..

మొదటగా వ్యవసాయక్షేత్రంలో 13 అడుగుల ఎత్తు సిమెంట్ స్తంభాలు పాతి, వాటిపైన జీఐ తీగ అమర్చుతారు. దానిపై పరదాతో పందిరి మాదిరిగా వేస్తారు. నెట్‌హౌస్‌లో ఎనిమిది అడుగుల ఎత్తు వరకు కూరగాయలు, పండ్ల మొక్కలను తీగ మాదిరిగా పెంచుతారు. సొర, కాకర, దొండ, బీరవంటి తీగ జాతి పంటల సాగుతో పాటు వివిధ రకాల పండ్ల సాగుకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఉద్యానవన శాఖ అధికారులు చెబుతున్నారు.

ప్రయోజనాలు..!

నెట్‌హౌస్ ఒక నీడనిచ్చే పందిరి వంటిది. ఇది నాలుగు వైపుల ఆగ్రో నెట్‌లతో చేసిన వలల వంటి వాటితో కప్పి ఉంటుంది. అవసరం మేరకు గాలి, సూర్యరశ్మి, తేమ ప్రవేశించే విధంగా నిర్మాణం ఉంటుంది. ఇవి మొక్కల ఎదుగుదలకు అవసరమైన వాతావరణాన్ని కల్పిస్తాయి. ఇందులో పందిరి తోటల సాగుతోపాటు ఉద్యానవన పంటలకు సంబంధించిన నారు పెంచుకోవచ్చు. పూల మొక్కలు, గుబురు ఆకులు గల మొక్కలు, ఔషధ, సుగంధ ద్రవ్యాల మొక్కలకు సంబంధిచిన నారునూ పెంచుకునేందుకు ఉపయోగపడుతుంది. అంటు కలిగిన మొక్కలను చీడపీడల నుంచీ రక్షిస్తుంది. వర్మీ కంపోస్టు, వర్మీవాస్‌లాంటిది తయారు చేసుకునేందుకు అనుకూల పరిస్థితులు కల్పిస్తాయి.

దరఖాస్తులు స్వీకరిస్తున్నాం..



ప్రభుత్వ కొత్తగా ప్రవేశపెట్టిన నెట్‌హౌస్ పథకంతోపాటు పాలీహౌస్ యథావిధిగా కొనసాగుతుంది. దీని ద్వారా మరింత ఎక్కువ మంది రైతులకు లబ్ధి కలిగే అవకాశం ఉంది. జిల్లాలో 5 హెక్టార్లలో (12.5 ఎకరాలు) నెట్ హౌస్ నిర్మాణానికి ప్రభుత్వం నుంచి అనుమతులు రాగా, మొదట ఎస్సీ, ఎస్టీ రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నాం. ఆ తర్వాత బీసీ, జనరల్ రైతుల నుంచి తీసుకుంటాం.

- దేవేందర్‌రావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి

ఆరోగ్యానికి గోధుమగడ్డి

దండిగా పోషకాలు ■ రోగ నిరోధక శక్తి పెంపు



గోధుమ గడ్డి రసం విక్రయిస్తున్న మహేశ్

జగిత్యాల టౌన్ : ఉరుకులు పరుగుల జీవనశైలి పుణ్యమా అని కొత్తకొత్త రోగాలు వస్తున్నాయి. తినే తిండిలో సరైన పోషకాలు లేక క్రమంగా మానవశరీరంలో రోగ నిరోధక శక్తి తగ్గిపోతున్నది. ఈ క్రమంలో రోగ నిరోధక శక్తిని పెంచుకునేందుకు, మెరుగైన ఆరోగ్యం కోసం గోధుమగడ్డి దోహదపడుతుందని పొలాస పరిశోధనా స్థానం ప్రొఫెసర్ మల్లారెడ్డి వివరించారు.

గోధుమ గడ్డిలో ఇవీ పోషకాలు

గోధుమగడ్డిలో 111 రకాల పోషకాలు, 13 రకాల విటమిన్లు, 30 రకాల ఎంజైమ్స్, అమినో ఆసిడ్‌లు ఉన్నాయనీ, 100 గ్రాముల గోధుమగడ్డి రసాన్ని తాగితే 23కిలోల ఆకుకూరలకు సమానమైన శక్తి లభిస్తుందని పరిశోధనలు చెబుతున్నాయి. వీటితో పాటు బీ-12 సెలినియమ్ కూడా ఉంటుందని సూచిస్తున్నాయి.

ఇవీ లాభాలు

గోధుమ గడ్డి రసం తాగితే క్యాన్సర్, పక్షవాతం, నిద్రలేమి, మోకాళ్ల నొప్పులు, ఆయాసం, బహిష్టు సమస్యలు, మధుమేహం, పైల్స్, మూత్ర నాళ సంబంధిత నొప్పి, కడుపులో పుండు, గ్యాస్ నివారణకు తోడ్పతుంది. రక్తంలో చక్కెర శాతం, కొలెస్ట్రాల్, మలబద్ధకం తగ్గుతుంది. ఒత్తిడి, శ్వాస, చెమట సమస్యలను నివారిస్తుంది. రక్తంలో హిమోగ్లోబిన్ పెరిగి, సంతాన సాఫల్యం కగులుతుంది. గోధుమ గడ్డి గుజ్జును పసుపు, పాలతో కలిపి ముఖానికి రాసుకుంటే మచ్చలు, మొటిమలు, తెల్లపొక్కులు, చర్మం పగలడం, నల్లబడడం తగ్గుతుంది. గోధుమ గడ్డిలో పీచు ఉన్న కారణాన మంచి జీర్ణకారిగా పనిచేస్తూ, శరీరం బరువు పెరగడం, తగ్గడాన్ని నివారిస్తుంది. వీటితో పాటు శరీరంలో సహజమైన రోగ నిరోధక వక్తి పెరుగుదలకు ఉపయోగపడుతుంది.



గోధుమ గడ్డిని ట్రేలలో పెంచుతున్న మహేశ్

సాగు చేసి విక్రయిస్తున్నా

జగిత్యాల జిల్లా కేంద్రంలోని కళాశాల మైదానంలో వాకింగ్ కోసం రోజూ సుమారు 200మంది వస్తున్నారు. వారికి గోధుమ గడ్డి విశిష్టతను తెలియజేస్తున్నా. గోధుమ గడ్డి రసం పరిగడుపున తాగితే కలిగే లాభాల గురించి ఫ్లెక్సీ కూడా పెట్టా. ప్రతి రోజూ వాకింగ్‌కు వచ్చిన వారిలో సుమారు వంద మంది గోధుమ గడ్డి రసం తాగుతున్నారు. గోధుమ గడ్డిని మా ఇంట్లో నేనే స్వయంగా సాగుచేస్తున్నా. ఎలాంటి హానికారక రసాయనాలు లేకుండా మంచి రకం గోధుమలతో గడ్డి పెంచి రసాన్ని అమ్ముతున్నా. గోధుమ గడ్డి రసానికి రోజురోజుకూ జనాధారణ పెరుగుతున్నది.

- మహేశ్, జగిత్యాల




తయారుచేసిన ఆకృతులతో విద్యార్థులు

చిట్టిచేతులతో అందమైన కళాకృతులు



విద్యార్థులు తయారు చేసిన వివిధ కళాకృతులు



చిట్టిచేతులతో అందమైన కళా రూపాలను తయారుచేస్తూ అబ్బురపరుస్తున్నారు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు. పనికిరాని వస్తువులను పోగుచేస్తున్న చిన్నారులు కనువిందు చేసే బొమ్మలను తయారుచేస్తుండగా విద్యార్థుల్లోని సృజనాత్మకతను ఉపాధ్యాయులు వెలికితీస్తూ ప్రోత్సహిస్తున్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలల్లో ప్రతి యేడాది విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేస్తూ వారి లోపటి సృజనాత్మకతను వెలికితీస్తున్న వైనంపై అందిస్తున్న కథనం.

-వేములవాడ, నమస్తేతెలంగాణ

- పనికిరాని వస్తువులే ప్రతి రూపాలుగా
- అందమైన కళా ఆకృతులను తయారు చేస్తున్న చిన్నారులు
- విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీస్తున్న ఉపాధ్యాయులు

ప్రభుత్వ పాఠశాలలో....

వేములవాడ పట్టణంలోని భగవంతరావునగర్‌లో ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల ఉంది. దాదాపు 350లమంది విద్యార్థులు ఈ పాఠశాలలో చదువుతున్నారు. పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో అత్యధికంగా విద్యార్థులు ఇదే పాఠశాలలో ఉండగా ఉపాధ్యాయులు కూడా వారిని వెన్నంటి ప్రోత్సహించే విధంగా అనేక కార్యక్రమాలను చేపడుతున్నారు.

చిట్టిచేతుల్లో తయారవుతున్న కళాకృతులు

పనికిరాని వస్తువులను పోగుచేస్తుకున్న విద్యార్థులు ఉపాధ్యాయులు ఇస్తున్న సలహాలతో అందమైన కళాకృతులను తయారుచేస్తున్నారు. పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకొని ఇంటిరియల్ డెకరేషన్‌లో భాగంగా వాడుకునే విధంగా కళా ఆకృతులను కనువిందుగా తయారుచేస్తున్నారు. ఇందులో పాత దినపత్రికలు, దారంతో సీసాలను అందంగా తయారుచేస్తున్నారు. అలాగే వస్త్రాల పై కూడా వేసుకునే విధంగా కుట్లు, అల్లికలు కూడా రూపొందిస్తున్నారు. ప్రతి యేడాదికి ఒకసారి కుట్లు, అల్లికల ఉపాధ్యాయురాలు సహాయంతో విద్యార్థుల్లో వివిధ కళాకృతులను తయారుచేస్తున్నారు. విద్యార్థుల్లోని సృజనాత్మకతను గుర్తిస్తూనే వారికి నచ్చిన విధంగా ఆకృతులను తయారుచేయాలని ఉపాధ్యాయులు సూచిస్తుండగా విద్యార్థులు కూడా కనువిందు చేసే విధంగా పాత వస్తువులతో ప్రతి రూపాలకు ప్రాణం పోస్తున్నారు.

సృజనాత్మకతకు మార్కులు

అందమైన కళాకృతులను తయారుచేస్తున్న విద్యార్థులకు ప్రశంసలు అందజేయడంతో పాటు మార్కులు కూడా వేస్తున్నట్లు ఉపాధ్యాయులు వెల్లడించారు. చేతితో తయారుచేసే వాటి పట్ల 50 మార్కుల వరకు వేసేందుకు అనుమతి ఉండగా వారి నైపుణ్యాన్ని బట్టి మార్కులను కూడా విద్యార్థులకు చదువుతో పాటు వేస్తూ ప్రోత్సహిస్తున్నారు.

యేడాదికి ఒకసారి ప్రదర్శన

విద్యార్థులు తయారుచేసిన వివి ధ కళారూపాలను ప్రతి యేడాదికి ఒకసారి పాఠశాల ఆవరణలో ప్రదర్శన నిర్వహిస్తున్నారు. ఇందులో విద్యార్థులు తయారుచేసిన ఆకృతులను తోటి విద్యార్థులకు ప్రదర్శింపజేయడమే కాకుండా అందంగా తయారుచేసిన వా టికి పాఠశాల తరుపున ప్రోత్సహక బహుమతులను అందజేస్తున్నారు. గత యేడాది నుండి ప్రారంభమైన ఈ ప్రదర్శన గడిచిన యేడాది వస్తువులను కూడా తయారుచేసి విక్రయించారు. ఇక ఈ యేడాది ప్రదర్శనలో మాత్రమే ఉంచారు. ఇక మహిళలు కూడా ధరించే విధంగా తక్కువ ధరతో అందమైన డిజైన్‌ల గాజులు, కంటభరణాలు, చేతి సంచులు లాంటివి కూడా తయారుచేసి గత యేడాది విక్రయించారు. ఈ యేడాది దాదాపు 20 రకాల ఆకృతులు పేపర్‌తో తయారుచేయగా మరో 20 రకాలను వివి ధ రూపాల్లో విద్యార్థులు తయారుచేశారు.

పనికిరాని వస్తువులతో తయారుచేస్తున్నాం



పనికిరాని వస్తువులతో ప్రతి రూపాలను తయారు చేస్తున్నాం. ఇంటి లోపల డెకరేషన్ కోసం పెట్టుకునే బొమ్మలు, వివిధ కళరూపాలను తయారుచేస్తుండగా అందమైన వాటిని గుర్తించి పాఠశాల నుంచి ప్రోత్సహం ఇస్తున్నారు.

-శ్వేత, 9వతరగతి విద్యార్థి

తక్కువధరతో ధరించే వస్తువులను తయారుచేశాం



మహిళలు ధరించే కంటభరణం, చెవి దుద్దులను రూపొందించాను. తక్కువ ధరతో ఎక్కువగా డిజైన్‌లు వచ్చే వాటి పట్ల మహిళలు ఆసక్తి కనబర్చే అవకాశం ఉంటుంది. ఉపాధ్యాయుల సలహా మేరకు వీటిని స్వతహాగా తయారుచేశాం.

-జాగృతి, 8వ తరగతి విద్యార్థి

యేడాదికి ఒకసారి ప్రదర్శ న



ఆసక్తిగల విద్యార్థులను గుర్తించి వారిలోని సృజనాత్మకతను వెలికితీస్తున్నాం. కుట్లు అల్లీకలతో పాటు ఇతర అందమైన వస్తువులను కూడా విద్యార్థులు తయారుచేస్తున్నారు. వారి బావాలకు నచ్చిన విధంగా తయారుచేస్తుండగా కొన్నింటికి తాము సలహాలు అందిస్తున్నాం.

-సవిత, కుట్లుఅల్లికల శిక్షణ ఉపాధ్యాయురాలు

ప్రోత్సాహక బహుమతులను ఇస్తాం



విద్యార్థులతో యేడాదికి ఒకసారి కళాకృతులతో ప్రదర్శన నిర్వహిస్తున్నాం. మార్కులను కూడా వేయడమే కాకుండా అందమైన వాటికి ప్రోత్సహక బహుమతులను ఇస్తున్నాం. పుస్తకాలు, డిక్షనరీలను అందజేస్తూ ప్రోత్సహిస్తున్నాం. రెండవ యేడాది కూడా విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఈ కళా ప్రతిరూపాలను తయారుచేయడంలో పాలు పంచుకున్నారు.

- సుహాసిని, ప్రధానోపాధ్యాయురాలు

నెత్తిన బోనంతో క్యూలైన్లో దర్శనం కోసం నిలబడ్డ భక్తులు ➤



సల్లంగ చూడు పోశమ్మ తల్లీ..

వేములవాడలో బద్దిపోశమ్మకు ఘనంగా బోనాలు

వేములవాడ కల్చరల్ : వేములవాడ రాజన్న అనుబంధ దేవాలయమైన శ్రీ బద్దిపోశమ్మకు మంగళవారం భక్తులు ఘనంగా బోనాలు సమర్పించారు. రాజన్నను దర్శించుకున్న అనంతరం బద్దిపోశమ్మకు మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీ. ఈక్రమంలో ఉదయమే ఆలయానికి భక్తులు తమతమ వసతి గదుల నుంచి భక్తిశ్రద్ధలతో బోనం వండుకొని, డప్పుచప్పుళ్ల మధ్య నృత్యాలు చేస్తూ ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి కల్లుపోసి, సారెపెట్టి బోనం సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులు బోనాలతో క్యూలైన్లలో నిలబడి ఉండటంతో బద్దిపోశమ్మవీధిలో సందడిగా కనిపించింది. ఆలయ అధికారులు భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00, 2.15, 5.45, 9.15

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

SVC సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00 | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00 | విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

SVC ప్రతిమా - కరీంనగర్
SVC దేవి - జనగాం
SVC రామకృష్ణ - షాద్‌నగర్
SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మీ శ్రీనివాస - ములుగు ఘన్‌పూర్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
తిరుమల- ములుగు
బాలాజీ- చేర్యాల్
వెంకటేశ్వర- ఏటూరునాగారం
సూర్యా కళామందిర్- నెక్కొండ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
శ్రీలక్ష్మి - డోర్నకల్
సన్‌సినిమా- కమలాపురం (ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజీ - నేలకొండపల్లి
శివమ్ - సారపాక

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఏసి - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ
మహేశ్వరి- రాయికల్
సారథి పిక్చర్‌ప్యాలేస్- కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ - నందిపేట్
సుదర్శన్ - భీంగల్
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
హైటెక్ - ఆత్మకూరు
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
లక్ష్మి - కొస్గి
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ
2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
వెంకటేశ్వర - పెబ్బేరు
తారసినిమా - మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - పెబ్బేరు
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచర్ల
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
సుజన - చిట్యాల
లక్ష్మి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి - ఖానాపూర్
తిరుమల- సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ
కమల- భైంసా

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
వెంకటేశ్వర - జోగిపేట్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
సువర్ణ - నారాయణఖేడ్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివ - కొప్పల్
సవిత- దేసాయి క్యాంప్
అపర్ణ- మాన్వి
ఆనంద్- దేవదుర్గ్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.00, 12.45, 3.30, 4.45, 8.30, 11.00
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.00, 1.40, 4.15, 7.20, 10.40
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ 9.30, 12.15, 4.30, 7.30, 10.30
PVR పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.00, 1.05, 4.10, 7.15, 10.20
PVR పివిఆర్ -పంజాగుట్ట 10.05, 1.25, 4.20, 7.55, 10.50

PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 11.05, 1.10, 4.50, 7.55, 10.30, 11.00
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 11.30, 1.30, 7.45, 10.45PM
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 7.30, 10.30PM
Cine Planet Multiplex సినీప్లానెట్ - కొంపల్లి 10.30, 1.20, 4.20, 7.20, 10.10
TIVOLI EXTREME టివోలి - సికింద్రాబాద్ 1.50, 7.50, 10.40 PM

MULTIPLEX VIJAYA LAKSHMI విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 11.00, 1.45,4.45, 7.45, 10.45PM
ASIAN GPR MULTIPLEX జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.30, 7.20, 10.20PM
Cinepolis సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.50, 4.30, 7.15, 10.45
Cinepolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి 9.45, 1.10, 3.55, 7.55, 10.15
ASIAN SHIVA GANGA శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.00, 6.00PM

Cinepolis మంత్రామాల్ -అత్తాపూర్ 11.20, 1.20, 4.10, 7.50, 10.00
Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.00, 6.00, 9.15PM
ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ- మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30 PM
ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.30, 1.40, 4.20, 7.30, 10.20PM
MIRAJ CINEMAS మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30, 4.30, 7.30, 11.00PM

ASIAN RADHIKA రాధిక- కాప్రా 10.45, 1.40, 7.35, 10.15PM
ASIAN M CUBE - అత్తాపూర్ 10.45, 1.40, 4.20, 7.35, 10.10PM
T² తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 6.00, 9.15 PM
ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 2.15PM, 9.15 PM
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15	పద్మావతి - కాచిగూడ 11.15, 2.15, 6.15, 9.15	భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30	గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15	శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15	సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15	ASIAN స్వప్న 70 - కాటేదాన్ 11.15, 2.15, 9.00PM	వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30	శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15	గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00	సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00	కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15	లక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30	సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00	SV సినీపార్క్- పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00	శివరంజని - ఇస్నాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00	సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	BR హైటెక్ - మాదాపూర్ 11.00, 2.00, 6.00, 9.00	వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00	జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00		జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00	కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

రాజన్న సేవలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి



స్వామివారి ప్రసాదం అందజేస్తున్న ఆలయ పర్యవేక్షకుడు

వేములవాడ కల్చరల్: ప్రముఖ పుణక్షేత్రమైన వేములవాడ రాజరాజేశ్వర స్వామివారిని మంగళవారం మధ్యప్రదేశ్ ఎంపీ కైలాష్ విజయ్‌వర్గీయ దర్శించుకున్నారు. ఆలయంలో వారికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పర్యవేక్షకులు వరి నర్సయ్య వారిని శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదం అందజేసారు. వారివెంట మాజీ ఎంపీ జంగారెడ్డి, బీజేపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనోహర్‌రెడ్డి,రాజన్నసిరిసిల్ల జిల్లా బిజేపి అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, బిజేపీ రాష్ట్ర నాయకులు ఆది శ్రీనివాస్,రావుల రామ్‌నాథ్, యాచమనేని శ్రీనివాస్‌రావ్ ,వేములవాడ నగర పంచాయితి కౌన్సిలర్లు,బిజేపి నాయకులు కూరగాయల శ్రీశైలం,జంగం రాజేందర్,జిల్లా కార్యదర్శి రేగుల మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.

ఎస్‌ఐగా వెంకటరాజం

వేములవాడ, నమస్తేతెలంగాణ: వేములవాడ పట్టణ ఎస్‌ఐగా చల్ల వెంకటరాజంను బదిలీ చేయగా మంగళవారం పట్టణ సీఐ వెంకటస్వామికి రిపోర్ట్ చేశారు. కరీంనగర్, బోయినపల్లి, సిరిసిల్ల పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్‌ఐగా విధులు నిర్వహించిన వెంకటరాజం ఇటీవలే పదోన్నతి పొందగా బదిలీలో భాగంగా ఆయన వేములవాడకు వచ్చారు.



వెంకటరాజం

నూతన కార్యవర్గం

చందుర్తి : తెలంగాణ సర్వాయి పాపన్న గీత కార్మిక (గౌడ) సంక్షేమ సంఘం మండల శాఖ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చందుర్తి శివారులోని శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయం ఆవరణలో గీత కార్మిక సంఘం ఉత్తర తెలంగాణ జిల్లాల అధ్యక్షుడు సంపునూరి మల్లేశం గౌడ్ నేతృత్వంలో సమావేశమైన వివిధ గ్రామాల గౌడ సంఘం నాయకులు అధ్యక్షుడిగా బుర్ర దేవరాజు గౌడ్, ఉపాధ్యక్షులుగా మూడపల్లి శేఖర్ గౌడ్, పులి కిష్టయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బుర్ర గంగాధర్, కోశాధికారిగా మెరుపుల నర్సయ్య గౌడ్, సంయుక్త కార్యదర్శులుగా బొంబోతుల గంగయ్య గౌడ్, గొల్లిపల్లి శంకర్‌గౌడ్, సలహాదారులుగా కత్తి తిరుపతి గౌడ్, గౌరవాధ్యక్షులుగా మెరుపుల మల్లేశం గౌడ్, బొల్లిపల్లి నాగయ్య గౌడ్, గౌరవ సలహాదారులుగా ఎగోలపు అంజయ్య గౌడ్, అధికార ప్రతినిధిగా బుర్ర శ్రీనివాస్ గౌడ్, కార్యవర్గ సభ్యులుగా మెరుపుల నారాయాణ గౌడ్, సంపునూరి మురళి గౌడ్, బొడిగె అనిల్ గౌడ్‌ను ఎన్నుకున్నారు. కాగా గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి తమవంతుగా కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు స్పష్టం చేశారు.

రుద్రంగి: మండలంలోని మానాల గ్రామంలో మంగళవారం పద్మశాలీ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు సంఘం సభ్యులు తెలిపారు. గ్రామ అధ్యక్షుడిగా కోడూరి రమేశ్, ఉపాధ్యక్షుడిగా జక్కుల నందం, కోశాధికారిగా తాటికొండ దేవరాజం, కార్యదర్శిగా కొక్కుల వంశీ, ప్రధాన కార్యదర్శిగా తాటికొండ శ్రీనివాస్, సలహాదారునిగా కోడూరి దేవదాస్, సంఘ సభ్యులుగా శంకరయ్య, అంజయ్య, టి.గణేశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్ల తెలిపారు. ఈ సందర్భంగా కోడూరి రమేశ్ మాట్లాడుతూ పద్మశాలీ సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

హుండీ లెక్కింపు

కోనరావుపేట: మండలంలోని మామిడిపల్లి గ్రామంలోని శ్రీ మహా దేవా శివాలయం హుండీని సర్పంచ్ పన్నాల విజయ అధ్యక్షతన మంగళవారం లెక్కించారు. గత సంవత్సరంలో విగ్రహా ప్రతిష్ఠ ఆనంతరం మొదటిసారిగా హుండీ లెక్కించగా రూ. 10,215 ఆదాయం సమకూరినట్లు ఆలయ కమిటీ చైర్మన్ తిపిరెడ్డి మల్లారెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు లక్ష్మారెడ్డి, రవీందర్ గౌడ్, బాలయ్య, నర్సయ్య, రాములు, సంజీవరావు, రాంరెడ్డి, మల్లేశం, రాజు, ఎల్లయ్య, సత్తయ్య, చంద్రయ్య, శ్రీనివాస్ ఉన్నారు.



హుండీ లెక్కిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు,

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

బోయినపల్లి: రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి మృతిచెందగా, మరో ఇద్దరు తీవ్రగాయాలపాలైన ఘటన బోయినపల్లి మండలం కొదురుపాక అడ్డ రోడ్డు సమీపంలోని వరదవెల్లి పునరావాస కాలనీ వద్ద జరిగింది. ప్రమాదంలో బొజ్జ శ్రీనివాస్(32) అనే వ్యక్తి అక్కడిక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ ఎంవీ సురేందర్‌రెడ్డి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. బోయినపల్లికి చెందిన బొజ్జ శ్రీనివాస్ ఉపాధి కోసం పునరావాస కాలనీల్లో ఇళ్ల నిర్మాణం పనుల్లో మేస్త్రీగా పని చేస్తున్నాడు. అందులో భాగంగా మంగళవారం బోయినపల్లి నుంచి కార్తీక్(17) అనే యువకున్ని తీసుకుని వేములవాడ మండలం సంకెపల్లికి మోటర్ సైకిల్‌పై వెళ్తున్నాడు. అదే సమయంలో వరదవెల్లి పునరవాస కాలనీ నుంచి టీవీఎస్ ఎక్సెల్ మోపెడ్‌పై సిమెంట్ ఖాళీ సంచులు పెట్టుకుని మరో వ్యక్తి రోడ్డు పైకి వస్తున్నాడు. రెండు వాహనాలు ఢీకొనగా, శ్రీనివాస్ మృతిచెందాడు. మోపెడ్‌పై ఉన్న వ్యక్తికి గాయాలు కాగా, అక్కడినుంచి పరారయ్యాడు. శ్రీనివాస్ వెంట ఉన్న కార్తిక్‌కు స్వల్ప గాయాలయ్యాయి. ఎస్ఐ సురేందర్‌రెడ్డి, ఏఎస్ఐ రవీందర్ ప్రమాద స్థలానికి చేరుకుని మృత దేహన్ని పోస్టు మార్టం కోసం సిరిసిల్ల దవాఖానకు తరలించారు. మృతుని తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మూడపల్లిలో..

చందుర్తి : మండలంలోని మూడపల్లి బస్టాండ్‌లోని వేములవాడ-కోరుట్ల రహదారిపై మంగళవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. మూడపల్లికి చెందిన గోలి కరుణాకర్ తన కారులో ప్రధాన రోడ్డుపైకి వస్తుండగా వేములవాడ నుంచి చందుర్తి వైపు వెళ్తున్న ట్రాక్టర్ ట్రాలీని ఢీ కొంది. దీంతో డ్రైవర్ నాగరాజు స్వల్ప గాయాలతో బయటపడగా కూలీ శ్రీనివాస్‌కు తీవ్ర గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. ఇరువురు మహబూబ్‌నగర్‌కు చెందిన కూలీలు. కాగా సీఐ విజయ్ కుమార్, ఎస్ఐ మల్లేశం గౌడ్ సంఘటన స్థలాన్ని సందర్శించి ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.



చందుర్తి : ప్రమాదంలో దెబ్బతిన్న కారు



బోయినపల్లి : శ్రీనివాస్ మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు

బ్యాంకు మేనేజర్‌నంటూ టోకరా

- అకౌంట్ నుంచి రూ.77 వేలు డ్రా
- పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు
- కేసు నమోదు

బోయినపల్లి: తెలంగాణ దక్కన్ గ్రామీణ బ్యాంకు మేనేజర్‌ను అంటూ ఓ వ్యక్తి కొదురుపాకకు చెందిన ఒకరి ఖాతా నుంచి రూ.77 వేలు డ్రా చేసుకున్న ఘటనలో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సురేందర్ రెడ్డి తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం.. కొదురుపాకకు చెందిన బాలగోని జ్యోతికి అదే గ్రామంలోని తెలంగాణ దక్కన్ గ్రామీణ బ్యాంకులో అకౌంట్ ఉంది. డిసెంబరు 29న గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి తాను బ్యాంకు మేనేజర్ నంటు మాట్లాడాడు. మీరు మా బ్యాంకులో సేవింగ్ అకౌంట్ కలిగి ఉన్నారని.. అకౌంట్ రెన్యువల్ చేయాలని ఏటీఎం నంబర్ చెప్పాలని కోరగా ఆమె ఎటీఎం సీక్రెట్ నంబర్ చెప్పారు. అదే రోజు రాత్రి ఆమె అకౌంట్ నుంచి రూ.40 వేలు, 30న రూ.37 వేలు డ్రా చేసినట్లు మెస్సెజ్ రావడంతో బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

చందుర్తి : మండలంలోని లింగంపేట సర్పంచ్ జలగం కిషన్‌రావు తల్లి ఇటీవలే మృతిచెందగా ఆయన కుటుంబాన్ని మంగళవారం జడ్పీ అధ్యక్షురాలు తుల ఉమ పరమర్శించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. చందుర్తికి చెందిన పాటి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా ఆయన తండ్రి స్వామి, భార్య సువర్ణను పరామర్శించారు. ఆమె వెంట జడ్పీటీసీ అంబటి గంగాధర్, మేడిపల్లి ఎంపీపీ పల్లి జమున, మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, పూదరి శ్రీనివాస్ ఉన్నారు.



పరామర్శిస్తున్న జడ్పీఅధ్యక్షురాలు తుల ఉమ

షీ టీం అదుపులో ముగ్గురు యువకులు

- తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్
- పునరావృతమైతే చర్యలు తప్పవు: షీటీం ఇన్‌ఛార్జి మురళి

సిరిసిల్ల క్రైం: సిరిసిల్ల పాత బస్టాండ్ ప్రాంతంలో బైక్‌పై చక్కర్లు కొడుతూ, ఆకతాయి చేష్టలకు పాల్పడిన ముగ్గురు యువకులను పోలీస్ షీటీం సభ్యులు పట్టుకున్నారు. ఎల్లారెడ్డిపేట మండలం వెంకటపూర్‌కు చెందిన ఇద్దరు, సిరిసిల్ల మండలం రగుడుకు చెందిన మరో యువకుడిని ఠాణాకు తరలించి, వారి కుటుంసభ్యుల సమక్షంలో పోలీస్ షీ టీం ఇన్‌చార్జీ మురళి, షీటీం కానిస్టేబుల్ శ్రావణి కౌన్సెలింగ్ నిర్వహించారు. కళాశాలకు వెళ్లకుండా బైక్‌లపై తిరుగుతున్నారని, కళాశాలలోని హాజరు రిజిష్టర్‌తో కుటుంబసభ్యులకు వివరించారు. మరోసారి పునరావృతమయితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.






హాజరైన భక్తులు

వైభవంగా పుష్పయాగం

- మల్లాపూర్‌లో వెంకన్న ఆలయంలో కన్నులపండువలా ధనుర్మాసోత్సవాలు
- గోదా, రంగనాథులకు ప్రత్యేక పూజలు
- పెద్దసంఖ్యలో పాల్గొన్న భక్తులు

మల్లాపూర్ మండల కేంద్రంలోని స్థానిక శ్రీలక్ష్మీవేంకటేశ్వరాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మంగళ వారం పుష్పయాగం వైభవంగా జరిగింది. వేద మంత్రోచ్ఛరణల మధ్య గోదారంగనాథ స్వామి వారలకు ప్రత్యేక పూజలు చేశారు. అంతకు మందు గ్రామంలో డప్పుచప్పళ్లు, మంగళ వాయిద్యాలతో స్వామి వారి శోభాయాత్ర నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయ అర్చకులు రాఘవాచార్యులు, పండితులు లక్ష్మణాచార్యులు, ప్రశాంత్‌శర్మ, రామకన్నన్, ఆలయ అర్చకులు వెంకట రమణాచార్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

- మల్లాపూర్


పుష్పయాగంలో పూజలు చేస్తున్న అర్చకుడు

'కొండ'పై సందడి

- మంగళ వారం కావడంతో కిటకిట
- ధనుర్మాసోత్సవాల్లో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు

జగిత్యాల క్రైం : కొండగట్టు శ్రీఆంజనేయ స్వామి ఆలయంఓ మంగళవారం భక్తులతో సందడిగా మారింది. భక్తులు పుష్కరిణిలో స్నానాలు చేసి, స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామి సన్నిధిలో పలువురు భక్తులు నిత్యహారుతులు, అభిషేకాలు, సత్యనారాయణ వ్రతాలు ఆచరించి స్వామికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ఏఈఓ బుద్ధి శ్రీనివాస్, డి.సునిల్, కాసర్ల శ్రీనివాస్, జెమిని శ్రీనివాస్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. అలాగే ధనుర్మాసోత్సవాల్లో భాగంగా అమ్మవారికి ఉదయం 3 గంటలకు పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం శాత్తుమొర్రై నిర్వహించి, 18వ పాశురాన్ని అనుసంధానించారు.


అమ్మవారికి హారతి ఇస్తున్న అర్చకుడు


ఆలయంలో భక్తుల సందడి..


పూజల్లో పాల్గొన్న మహిళలు


అమ్మవారికి అలంకరించిన గాజులు

ఘనంగా కుంకుమార్చన

- గోదాదేవికి ప్రత్యేక పూజలు
- పెద్ద సంఖ్యలో హాజరైన మహిళలు

జగిత్యాల, నమస్తే తెలంగాణ : జిల్లా కేంద్రం ధరూర్ క్యాంప్ శ్రీ కోదండ రామాలయంలో ధనుర్మాసంలోని పౌర్ణమి సందర్భంగా శ్రీ గోదాదేవికి ప్రత్యేక ప్రత్యేక పూజలు చేశారు. మంగళవారం గోదాదేవికి గాజులు అలంకరించి, కుంకుమ పూజలు నిర్వహించారు.

కార్యక్రమంలో శ్రీ కోదండరామాలయం చైర్మన్ గౌరిశెట్టి హరీశ్, రాజేశ్వర్‌రావు, భరతేశ్వర్ రావు, జలేంధర్‌రావు, సమ్మయ్య, అర్చకులు అరుట్ల పూర్ణచంద్రాచార్యులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.


కుంకుమ పూజలో పాల్గొన్న భక్తులు

వేడుకల నిర్వహణ

అభినందనీయం


కేక్ కట్ చేస్తున్న జడ్పీటీసీ మంజుల, ఎంపీటీసీలు, అధ్యక్షుడు హన్మంతరెడ్డి, సెస్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్

- జడ్పీటీసీ పుర్మాణి మంజుల
- అలరించిన నూతన సంవత్సర వేడుకలు

సిరిసిల్ల రూరల్ : నూతన సంవత్సర వేడుకలు కుటుంబసభ్యులతో కలసి జరుపుకోవడం అభినందనీయమని సిరిసిల్ల జడ్పీటీసీ పుర్మాణి మంజుల అన్నారు. ఈ మేరకు తంగళ్లపల్లి మండలం కేంద్రంలో ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలను జడ్పీటీసీ పుర్మాణి మంజుల, సెస్ ఉపాధ్యక్షుడు లగిశెట్టి శ్రీనివాస్, ఎంపీటీసీలు అంకారపు అనిత, పడిగెల మానస హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షుడు హన్మంతరెడ్డి, సభ్యులతో కలిసి కేక్ట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడారు. సామాజిక సేవ కార్యక్రమాలతో పాటు సభ్యులంతా కుటుంబసభ్యులతో కలిసి ఏటా వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఇదే స్ఫూర్తి, ఉత్సాహంతో సేవాకార్యక్రమాలు, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆటాపాట, ఆర్కెస్ట్రా, అలరించాయి. పడిగెలరాజు, ఎడమల శ్రీధర్‌రెడ్డి, సుద్దాల శ్రీనివాస్, అంకారపు రవీందర్, సంజీవరెడ్డి,వెంకటరమణరెడ్డి, తోకల రవి, జూకంటి సత్యం, బుస్స వేణు, మాజీ సర్పంచ్ కోడం సంధ్యారాణి, సదాశివ, సభ్యులు, తదితరులు ఉన్నారు.

ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలి

- జిల్లా స్త్రీ, శిశు సంక్షేమాధికారి సరస్వతి
- భవిత కేంద్రంలో 'నూతన' సంబురాలు

వేములవాడ రూరల్: ప్రత్యేక అవసరాలు గల పిల్లలు ఆత్మస్థైర్యంతో ముందు కెళ్లాలని జిల్లా స్త్రీ, శిశు సంక్షేమశాఖ అధికారి సరస్వతి అన్నారు. మంగళవారం మండల పరిషత్ ఆవరణలోని భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలుగల పిల్లలతో కలిసి నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలుగల పిల్లలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందన్నారు. వారి కోసం ప్రత్యేకంగా వినికిడి యంత్రాలు, ట్రై సైకిళ్లు, పిల్లల తల్లి దండ్రులకు ప్రోత్సాహం కల్పిస్తున్నట్లు వివరించారు. పిల్లల తల్లి దండ్రులు కూడ మనోధైర్యం కొల్పోకుండా భవిత కేంద్రాలకు తీసుకరావాలనీ, దీంతో వైద్యులతో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం చిన్నారుల సమక్షంలో కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమంలో సీడీపీవో ఎల్లయ్య, భవిత కేంద్రం ఐఈఆర్‌సీ జయలక్ష్మి, ఫిజియోథెరపీ వైద్యులు మయూరి, పిల్లల తల్లి దండ్రులు, చిన్నారులు ఉన్నారు.



భవిత కేంద్రంలో కేక్‌కట్ చేస్తున్న సరస్వతి

గ్రామాల అభివృద్ధికి కృషి



భవన నిర్మాణాన్ని పరిశీలిస్తున్న జడ్పీటీసీ, అధికారులు

రుద్రంగి: గ్రామాల అభివృద్ధి ప్రభుత్వం కృషిచేస్తుందని జడ్పీటీసీ అంబటి గంగాధర్ అన్నారు. మండల కేంద్రంలోని మేజర్ గ్రామ పంచాయితీ నూతన భవన నిర్మాణాన్ని మంగళవారం ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గ్రామాలభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిచిందన్నారు. రుద్రంగి గ్రామ పంచాయితీ భవనానికి గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా రూ. 13 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. నిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టాలన్నారు. భవన నిర్మాణానికి మరిన్ని నిధులు సమకూర్చి మాడల్ గ్రామ పంచాయితీ నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో డీఈ భూమేశ్వర్, ఏఈ వెంకటేశ్వర్లు, నాయకులు బైరి గంగమల్లయ్య, పిడుగు లచ్చిరెడ్డి, నారాయణ పాల్గొన్నారు.

'సమస్యలు పరిష్కరించాలి'

బోయినపల్లి: మండలంలోని పలు సమస్యలను పరిష్కారించాలని కోరుతూ ఎంపీపీ సత్తినేని మాధవ్, జడ్పీటీసీ కొనుకటి లచ్చిరెడ్డి జడ్పీ అధ్యక్షురాలు తుల ఉమను కరీంనగర్‌లోని ఆమె నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు సమస్యలను పరిష్కారంతో పాటు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో వైస్ ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, మండల టీఆర్ఎస్ నాయకులు కత్తెరపాక కొండయ్య, ఎమిరెడ్డి మల్లారెడ్డి, మండల పరిషత్ సిబ్బంది ఉన్నారు.



జడ్పీ అధ్యక్షురాలు తులఉమకు పుష్ప గుచ్ఛం అందజేస్తున్న నాయకులు

'నూతన' క్యాలెండర్ ఆవిష్కరణ



చందుర్తి : క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు

చందుర్తి : మండల పరిషత్ కార్యాలయం క్యాలెండర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. స్థానిక సమావేశ మందిరంలో జడ్పీటీసీ అంబటి గంగాధర్, ఎంపీడీవో శ్రీనివాస్ చేతుల మీదుగా 2018 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ శైలజారాణి, వైస్ ఎంపీపీ చెన్నమనేని రాజేశ్వర్‌రావు, ఎంపీటీసీలు వట్టెంల కనుకయ్య, మాదాసు వేణు, బండి అమృతమ్మ, మోకెనపల్లి మంజుల, చెలుకల చిన్నరాజవ్వ, అల్లూరి పావని, మోతె జల, మొకిలే దేవేంద్ర, బొజ్జ లత, నాయకులు బండి శ్రావణ్, చెలుకల తిరుపతి, అల్లూరి సంతోష్ రెడ్డి, మోతె నర్సయ్య, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మండల విద్యావనరుల కేంద్రంలో

మండల విద్యావనరుల కేంద్రంలో మంగళవారం తెలంగాణ టీచర్స్ ఫెడరేషన్ నూతన క్యాలెండర్‌ను ఎంఈవో కొడిమ్యాల సత్య నారాయణ చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీటీఎఫ్ నాయకులు కొమటిరెడ్డి ఆనందరెడ్డి, తాటికొండ సంజీవ్ కుమార్, గుమ్మడి ప్రకాశ్, శివ ప్రసాద్, చెన్నమనేని ఆంజనేయరావు, విక్కుర్తి లక్ష్మీ నారాయణ, ప్రతాప నవీన్‌కుమార్, రాజు, రేగుల ప్రసాద్, గడ్డం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మండల పరిషత్‌లో ఆవరణలో..

వేములవాడ రూరల్ : మండల పరిషత్ ఆవరణలోని ఎస్‌టీవో కార్యాలయం ముందు తెలంగాణ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను ఎస్‌టీవో మధు, టీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. టీటీఎఫ్ మండలశాఖ అధ్యక్షుడు జి శ్రీధర్, పి తిరుపతి, ప్రధాన కార్యదర్శులు శ్రీధర్, యాదగిరి, ఉమా బాలచందర్, శ్రీనివాస్, రవి, రాంచంద్రం, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట: కోనరావుపేటలోని నిజామాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో టీటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో టీటీఎఫ్ క్యాలెండర్ మంగళవారం ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా ప్రధానోపాధ్యాయులు దేవేందర్‌రావు, శారద హాజరయ్యారు. టీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి తిరుపతి మాట్లాడారు. రాష్ట్ర కౌన్సిలర్ రవీందర్, జిల్లా ఉపాధ్యాక్షులు రవీందర్, దేవేందర్, జిల్లా నాయకులు దేవదాస్, జ్ఞానోభ, శంకర్, శ్రీనివాస్, వేణు, నరేందర్, రెడ్డి, యూసముద్దీన్ పాల్గొన్నారు.



కోనరావుపేట : నిజామాబాద్‌లో ఉపాధ్యాయ సంఘ నాయకులు

స్థల ఆక్రమణపై తహసీల్దార్‌కు ఫిర్యాదు

వేములవాడ రూరల్: మండలంలోని తిప్పాపూర్ శివారులోని మినీస్టేడియం స్థలాన్ని కొంత మంది అక్రమించుకున్నారని యువజన సంఘాల జిల్లా అధ్యక్షుడు సోమినేని బాలు, క్రీడాకారులు తహసీల్దార్ నక్క శ్రీనివాస్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సోమినేని బాలు మాట్లాడుతూ మినీ స్టేడియం ఆనుకొని చింతల్‌ఠాణకు చెందిన ఓ వ్యక్తి ఇంటి ప్రహరీ నిర్మిస్తున్నాడనీ, ఆ స్థలం మినీస్టేడియానికి చెందిందని పేర్కొన్నారు. వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆర్ఐ లక్ష్మణ్, వీఆర్‌వో ప్రభాకర్ అక్కడికి చేరుకొని ప్రహరీ నిర్మాణ పనులను ఆపివేశారు. చింతల్‌ఠాణ ఆర్అండ్ఆర్ కాలనీ సమీపంలో అక్రమంగా కట్టిన కట్టడాన్ని ఆర్ఐ లక్ష్మణ్, వీఆర్‌వో ప్రభాకర్ కూల్చివేశారు. ప్రభుత్వ అనుమతి లేకుండా కట్టడాలు నిర్మిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి

బోయినపల్లి: ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎంపీపీ సత్తినేని మాధవ్, జడ్పీటీసీ కొనుకటి లచ్చిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని వరదవెల్లి పునరావాస కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో వంట గది నిర్మాణానికి పనులను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, ఇన్‌చార్జి ఎంపీడీవో రవీందర్, ఏపీవో శ్రీనివాస్, సర్పంచ్ నాగుల వసంత శ్రీనివాస్ ఉన్నారు.

ఘనంగా ధనుర్మాసోత్సవాలు



లింగంపేటలో పూజలు చేస్తున్న మహిళలు

చందుర్తి : ధనుర్మాసోత్సవాలను పురస్కరించుకొని మండల వ్యాప్తంగా పలు ఆలయాలు భక్తులతో కిటికిటలాడాయి. లింగంపేట శ్రీ సీతారామాంజనేయ స్వామివారి ఆలయంలో మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. అలాగే మల్యాల, కట్టలింగంపేట, రామన్నపేట, బండపల్లిలోని శ్రీ వేంకటేశ్వర ఆలయం, జోగాపూర్‌లోని శ్రీ సీతా రామాంజనేయ ఆలయంలో భక్తులు పూజలు చేసి స్వామివార్లను దర్శించుకున్నారు. మహిళలు కుంకుమ పూజలు చేశారు. ఎన్గల్ శ్రీరాజరాజేశ్వర స్వామివారి ఆలయంలో ధనుర్మాస పూజలు జరిగాయి. ఉదయం నుంచే స్వామివారిని దర్శించుకునేందుకు ఆలయాల వద్ద భక్తులు బారులు తీరారు.

భూ యజమానులు పత్రాలతో రావాలి

వేములవాడ, నమస్తే తెలంగాణ: రాజన్న ఆలయ గుడి చెరువు అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న భూసేకరణలో నిర్వాసితులుగా ఉన్న అనుభవదారులు తమ వద్ద ఉన్న పత్రాలతో బుధవారం రావాలని తహసీల్దార్ నక్క శ్రీనివాస్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడిచెరువు అభివృద్ధిలో భాగంగా భూములను సేకరిస్తున్నామన్నారు. అయితే ఈ సర్వేనెంబర్లు 4,5,6,7,9,11, 12, 52, 65, 68, 69, 73, 74, 75,76, 77, 78, 1812, 1813, 1814, 1815, 1816, 1820, 1821, 1823, 1826, 1827, 1828, 1829, 1831, 1832, 1844, 1845, 1862, 1863, 1864 నెంబర్లలో పత్రాలు ఉన్న భూ యజమానులు సంబంధిత భూముల వద్దకు రావాలని ఆయన కోరారు. బుధవారం క్షేత్రస్థాయిలో సిబ్బంది పత్రాలను పరిశీలించనుండగా తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు.

సద్వినియోగం చేసుకోవాలి

వేములవాడ రూరల్ : రైతులు ఫసల్ బీమాను సద్వినియోగం చేసుకోవాలని లీడ్‌బ్యాంక్ మేనేజర్ దేవస్వామి సత్యజిత్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో బ్యాంకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగి పంటకు రైతులు ఫసల్‌బీమా చేసుకోవాలని సూచించారు. పంట రుణాలను ఎంతవరకు అందజేశారో బ్యాంకర్లను అడిగితెలుసుకున్నారు. రైతులకు ఇబ్బంది కలుగకుండా బ్యాంక్ మేనేజర్లు చర్యలు చేపట్టాలన్నారు. బ్యాంకులకు ఇచ్చిన టార్గెట్‌ను పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాల్, తహసీల్దార్ రాజగోపాల్, బ్యాంక్ మేనేజర్లు శర్మతో పాటు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న లీడ్‌బ్యాంక్ మేనేజర్ దేవస్వామి సత్యజిత్

59 మందిపై ఈసీ వేటు!

- నగర పంచాయతీ ఎన్నికల ఖర్చు వివరాలివ్వని ఫలితం
- లెక్కలు సమర్పించని అభ్యర్థులకు నోటీసులు
- వచ్చే ఎన్నికల్లో పోటీ చేయకుండా ఆదేశాలు
- పకడ్బందీగా రికార్డుల నమోదు



వేములవాడ, నమస్తేతెలంగాణ: గడిచిన నగర పంచాయతీ ఎన్నికల్లో వార్డు కౌన్సిలర్లుగా పోటీ చేసి ఓడిపోయి.. మరోసారి చూద్దాంలే అనుకున్న నాయకులకు ఎన్నికల సంఘం గట్టి షాక్ ఇచ్చింది. ఓడిన తరువాత ఇంకేముందిలే అనుకొని.. ప్రచార ఖర్చుల వివరాల సమర్పణలో చేసిన నిర్లక్ష్యం పట్ల రాష్ట్ర ఎన్నికల సంఘం కఠినంగా వ్యవహరించింది. 2014 వేములవాడ నగర పంచాయతీ ఎన్నికల్లో దాదాపు 150 మంది అభ్యర్థులు పోటీపడ్డారు. వీరిలో 59 మంది అభ్యర్థులు తమ ఎన్నికల ఖర్చును సమర్పించలేదు. ఈ కారణంగా వచ్చే మూడేళ్ల పాటు ఏ ఎన్నికల్లోనూ పోటీ చేయరాదంటూ ఈసీ ఆదేశాలను జారీచేసింది. ఇప్పటికే నగర పంచాయతీ విభాగం అధికారులు 51మంది అభ్యర్థులకు నోటీసులను అందజేయగా, మరో ఏడుగురు అందుబాటులో లేకపోవడంతో ఇరుగు పొరుగు వారితో సంతకాలు సేకరించి భద్రపరచారు. పోటీ చేసిన ఒక అభ్యర్థి ఇప్పటికే మరణించాడు. మరో 18 నెలల్లో ఎన్నికలు రాబోతుండగా అభ్యర్థులు ఎన్నికల అధికారుల నోటీసులతో కంగుతిన్నారు.

45 రోజుల్లో ఎన్నికల ఖర్చు ఇవ్వాలి

ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతి ఒక్కరూ ఎన్నిక సంఘానికి లెక్క చెప్పాల్సి ఉంటుంది. ఒక అభ్యర్థి తన వార్డు పరిధిలో చేసిన ఖర్చును ఎన్నికల సంఘానికి ఎన్నికలు ముగిసిన 45 రోజుల్లో చెప్పాల్సి ఉంటుంది. సహజంగా గెలుపొందిన అభ్యర్థులు అనర్హత వేటు వేసే అవకాశం ఉంటుందని సమర్పిస్తుంటారు. ఇక ఓటమి పాలైన వారు మాత్రం చూద్దాంలే అనుకొని దాటవేస్తూ వస్తుంటారు. ఇదే క్రమంలో వేములవాడ నగర పంచాయతీలో పోటీ చేసిన పలువురికి ఎన్నికల సంఘం నోటీసులను జారీచేయడం చర్చనీయంశమైంది.

ఇదీ సంగతి..

వేములవాడ నగర పంచాయతీకి 2014 మార్చిలో ఎన్నికలు జరిగాయి. ఇందులో దాదాపు 150 మందికి పైగా కౌన్సిలర్లుగా పోటీకి దిగారు. దీంట్లో 20 మంది ఎన్నికకాగా మే నెలలో ఫలితాలు వెలువడ్డాయి. అయితే పోటీ చేసిన ప్రతి అభ్యర్థి తాను ఎన్నికల్లో దిగిన నాటి నుంచి కరపత్రాలు, మైకులు, ప్రకటనలతో పాటు ఇతరత్రా ఖర్చులను ఎన్నికల సంఘానికి చూపెట్టాల్సి ఉంటుంది. ఒక్కో అభ్యర్థి పరిమితికి లోబడి సంబంధిత ఆధారాలతో సహా సమర్పించాల్సి ఉంటుంది. అయితే 59 మంది పోటీలో ఉండి ఓడిన అభ్యర్థులు తమ ఖర్చుల వివరాలను ఎన్నికల సంఘానికి దాఖలు చేయకపోవడంతో వారిపై అనర్హత వేటు పడింది. రానున్న మూడేళ్ల పాటు వీరు ఎలాంటి ఎన్నికల్లో పోటీచేయరాదంటూ నోటీసులను కూడా జారీ చేసింది. వీరితోపాటు మరో ఏడుగురు అందుబాటులో లేకపోగా 14వ వార్డులో పోటీచేసిన వెంకట్‌రెడ్డి ఇప్పటికే మృతిచెందాడని అధికారులు ధ్రువీకరించారు. ఈ వ్యవహారాన్ని పకడ్బందీగా నమోదు చేశారు. కార్యాలయంలో రిజిష్టర్ ఏర్పాటు చేసి వచ్చే ఎన్నికల్లో నామినేషన్ సమయంలో అభ్యర్థుల వివరాలను పరిశీలించే విధంగా రికార్డులను ఏర్పాటు చేశారు. చైర్‌పర్సన్ బరిలో ఉన్న అభ్యర్థులు కూడా అర్హత కోల్పోవడంతో రాజకీయవర్గాల్లో కలకలంరేగుతుంది.

రికార్డు చేశాం..



ఎన్నికల సంఘం పంపిన నోటీసులను ఇప్పటికే 51 మందికి అందజేశాం. మరో ఏడుగురు అందుబాటులో లేకపోవడంతో ఇరుగుపొరుగు వారితో సంతకాలను సేకరించాం. ఒకరు మృతి చెందారు. వచ్చే ఎన్నికల్లో సంబంధిత అనర్హత అభ్యర్థుల వివరాలను పరిశీలించేందుకు వీలుగా రికార్డును కూడా ఏర్పాటుచేసుకున్నాం.

-గొట్టె తేజస్విని, టౌన్‌ప్లానింగ్ అధికారి

అంజన్న హుండీ చోరీకి యత్నం

వేములవాడ రూరల్: వేములవాడ మండలం అగ్రహారం హనుమాన్ దేవాలయంలో హుండీకి కన్నం వేసేందుకు ఓ దొంగ ప్రయత్నించగా, వాచ్‌మెన్ అప్రమత్తతతో పట్టుకునే క్రమంలో పారిపోయాడు. వాచ్‌మెన్ తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం రాత్రి 2 గంటల సమయంలో హనుమాన్ ఆలయ వెనుక భాగం నుంచి ఓ వ్యక్తి ఆలయంలోకి ప్రవేశించి, హుండీని పగలగొట్టేందుకు యత్నించాడు. శబ్దం రావడంతో ఆలయంలోకి వెళ్లి చూడగా, గుర్తు తెలియని వ్యక్తి హుండీ పగులగొడుతున్నారు. అప్రమత్తమైన వాచ్‌మెన్ కేకలు వేయడంతో అక్కడి నుండి పారిపోయాడు. వెంటనే ఆలయ ఈవో శ్రీనివాస్‌కు సమాచారం అందించానన్నారు. వేములవాడ పట్టణ సీఐ వెంకటస్వామి, ఎస్ఐ షఫీ ఘటన స్థలానికి చేరుకొని, ఆలయ సీసీ పుటేజ్‌తో పాటు హుండీని పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ వెంకటస్వామి పేర్కొన్నారు.

'కందులోనుకుంట'లో చేపల మృతి

సిరిసిల్లటౌన్: వేములవాడ మండలం అగ్రహారం శివారులోని కందులోనుకుంట చెరువులో చేపలు మృతిచెందాయి. మంగళవారం ఉదయం చెరువు వద్దకు వెళ్లిన గంగపుత్రులకు చేపలు చనిపోయి ఉండడాన్ని గమనించి, సంఘం నేతలకు సమాచారం అందించారు. వారు అక్కడికి చేరుకుని పరిశీలించగా, చెరువులో గుర్తుతెలియని వ్యక్తులు విషప్రయోగం చేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. అనంతరం మత్స్యశాఖ జిల్లా అధికారి అంజయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. సుమారు రూ.70 వేల విలువైన చేపలు మృతి చెందాయని, గంగపుత్రుల జీవనోపాధిని దెబ్బతీసేందుకే కొందరు వ్యక్తులు ఇలా చేశారని వినతిపత్రంలో పేర్కొన్నారు. నిందితులను గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు.



మృతిచెందిన చేపలను పరిశీలిస్తున్న గంగపుత్ర నాయకులు



కుమార్ మృతదేహం

గుండెపోటుతో ప్రైవేట్ లెక్చరర్ మృతి

ఎల్లారెడ్డిపేట: ప్రైవేట్ కళాశాలలో అధ్యాపకునిగా పనిచేస్తున్న ఓ వ్యక్తి అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందాడు. ఈ ఘటన ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లిలో చోటుచేసుకోగా, మృతుని స్వగ్రామం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరిలో విషాదం నెలకొంది. వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన వంతడ్పుల కుమార్ (47) 15 ఏళ్ల క్రితం సొంతూరిని వదిలి ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లిలో ఓ ప్రైవేటు కళాశాలలో వాణిజ్యశాస్త్ర అధ్యాపకునిగా చేరాడు. కళాశాల సమయం తర్వాత విద్యార్థులను పంపించి గదిలో టీచింగ్ డైరీ రాస్తూ ఒక్కసారిగా కుప్పకూలిపోయాడని కళాశాల సిబ్బంది తెలిపారు. కుమార్‌ను ఎల్లారెడ్డిపేటలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తీసుకువెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారన్నారు. వృత్తిని దైవంగా భావించిన కుమార్ దశాబ్దకాలానికి పైగా బంధువులతో దూరంగా ఉంటున్నాడు. మృతుడికి భార్య శిరోమణి, కూతురి హర్షిణి ఉన్నారు.

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం : ఈ రోజు పని ఒత్తిడి అధికంగా ఉంటుంది. మీ తోబుట్టువుల సహాయ, సహకారాలు అవసరమవుతాయి. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. మీ తొందరపాటు కారణంగా ఏదైనా వస్తువును పోగొట్టుకునే అవకాశముంది. మానసికంగా కృంగి పోకుండా ధైర్యంగా అడుగేయటం మంచిది. ఉద్యోగంలో ఉన్నతి సాధిస్తారు.

వృషభం : ఈ రోజు వృత్తిపరంగా అనుకూలంగా ఉంటుంది. మీ కోరిక నెరవేరటం, లక్ష్యానికి చేరువవటం జరుగుతుంది. వాయిదా పడుతున్న పనులు పూర్తవుతాయి. ఉద్యోగవిషయంలోవిదేశీయానానికి సంబంధించి శుభవార్త వింటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. గృహ వ్యవహారాలలో బిజీగా గడుపుతారు.

మిథునం : మీ కుటుంబ సభ్యులతో కానీ, జీవిత భాగస్వామితో కానీ వ్యవహరించేప్పుడు జాగ్రత్త అవసరం. అనవసర వివాదాలకు తావివ్వకండి. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్త అవసరం. ఉదర సంబంధ లేదా మూత్ర సంబంధ అనారోగ్యం కారణంగా బాధపడతారు. అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.

కర్కాటకం : మీ పై అధికారులతో కానీ, సహోద్యోగుల తో కానీ, స్నేహ పూర్వకంగా మెలగటం మంచిది. అనుకోని వివాదాలు జరిగే అవకాశముంటుంది. కోపానికి, ఆవేశానికి తావివ్వకండి. వాద వివాదాలకు దూరంగా ఉండండి. శివారాధన మేలు చేస్తుంది. ఆహార విషయంలో జాగ్రత్త అవస ం.

సింహం : మీ జీవిత భాగస్వామితో ఆనందంగా గడుపుతారు. మీ పిల్లలు మీ ఆనందాన్ని రెట్టింపు చేస్తారు. ప్రయాణం కానీ, దేవాలయ సందర్శన కానీ చేస్తారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. వ్యాపారంలో అనుకూల ఫలితాలుంటాయి.

కన్య : ఈ రోజు చాలా కాలం నుంచి వాయిదా పడుతున్న పనులు చేయటానికి అనుకూలంగా ఉంటుంది. వాటిని విజయవంతంగా పూర్తి చేయగలుగుతారు. అలాగే ఉద్యోగంలో మీ పనికి మంచి గుర్తింపు వస్తుంది. ప్రయాణాలకు సాధారణ దినం.

తుల : డబ్బు విషయంలో సామాన్యంగా ఉం టుంది. అవసరానికి తగిన డబ్బు లభించక పోవటం కానీ, పెట్టుబడుల కారణంగా నష్టపోవటం కానీ జరగవచ్చు. ఆర్థిక వ్యవహారాల్లో జాగ్రత్త అవసరం. వ్యాపార లావాదేవీలకు అనువైన దినం కాదు. ఏ నిర్ణయమైనా ఆలోచించి తీసుకోవడం మంచిది.

వృశ్చికం : ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. ఉదర లేదా ఛాతి సంబంధ సమస్యలు ఉండే అవకాశముంది. అలాగే మీ కుటుంబ సభ్యుల లేదా బంధువుల ఆరోగ్యం కూడా మీ ఆందోళనకు కారణమవుతుంది. నీరు, ఆహారం విషయంలో జాగ్రత్త అవసరం. గర్వానికి, అహంకారానికి తావివ్వకండి

ధనుస్సు : ఆర్థికంగా చాలా అనుకూలంచే దినం. రావలసిన బకాయిలు రావటమే కాకుండా మీరు తీర్చవలసిన బాకీలు కూడా తీర్చగలుగుతారు. అనుకొనీ డబ్బు కానీ, చేపట్టిన పనిలో విజయం కానీ వరిస్తుంది. ఉద్యోగ విషయంలో శుభవార్త విం టారు. అలాగే ఇతరులతో వ్యవహరించేప్పుడు జాగ్రత్త అవసరం.

మకరం : చేపట్టిన పనులు వాయిదా పడటం కానీ, అనుకోని అడ్డంకులు రావటం కానీ జరగవచ్చు. ఇది కేవలం తాత్కాలికమే కాబట్టి పట్టువదలక ప్రయత్నించండి.. విజయం మీ స్వంతమవుతుంది. పని ఒత్తిడి కారణంగా స్వల్ప అనారోగ్యానికి గురయ్యే అవకాశముంటుంది. తగిన విశ్రాంతి తీసుకోవటం మంచిది. కుటుంబ సభ్యుల కోసం డబ్బు ఖర్చు చేస్తారు.

కుంభం : ఈ రోజు దూర ప్రదేశం నుంచి ఒక శుభ వార్త వింటారు. మీరు చేసిన పనికి మంచి గుర్తింపు లభిస్తుంది. పై అధికారుల నుంచి ప్రశంసలు అందుకుంటారు. ప్రయాణం చేసే అవకాశముంటుంది. బంధువులను కలుసుకుంటారు.

మీనం : ఈ రోజు ఆరోగ్యం విషయంలో కొంచెం శ్రద్ధ అవసరం. నేత్ర సంబంధ మైన సమస్యలు కానీ, ఎలర్జీ బారిన కానీ పడే అవకాశముంటుంది. అలాగే మానసికంగా ఏదో తెలియని ఒత్తిడిని ఫీల్ అవుతారు. ఆర్థిక విషయాలలో కూడా కొంత జాగ్రత్త అవసరం. డబ్బు ఎక్కువ దగ్గర పెట్టుకుని ప్రయాణం చేయకండి.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

ప్రజారోగ్యంపై అప్రమత్తంగా ఉండాలి



అధికారులతో కలెక్టర్ సమీక్ష

- కలెక్టర్ కృష్ణభాస్కర్
- వైద్యశాఖపై అధికారులతో సమీక్ష

సిరిసిల్ల, నమస్తేతెలంగాణ: ప్రజల ఆరోగ్యం పట్ల వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్ అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లో మంగళవారం వైద్యశాఖపై అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అసంక్రమిత వ్యాధులపై గ్రామాల్లో శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. హెల్త్ డిజిటలైజేషన్‌లో భాగంగా నిర్వహించే కుటుంబ సర్వేకు బడ్జెట్ కేటాయిస్తామని తెలిపారు. గ్రామంలోని ప్రతి వ్యక్తీ ఆరోగ్య స్థితిని ఆన్‌లైన్‌లో పొందుపర్చాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రసవాల సంఖ్యను పెంచాలని సూచించారు. ఆశాకార్యకర్తలు గ్రామాల్లో క్రియాశీలకంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రైవేటుకు వెళ్లకుండా గర్భిణులను చైతన్యపరచి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావాలన్నారు. జిల్లా ప్రధానా సుపత్రి గతంలో కంటే వందశాతం మెరుగ్గా సేవలు అందిస్తుందని, ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకునే క్షేత్రస్థాయి సిబ్బంది పనిచేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. ప్రైవేటు ఆసుపత్రులలో ఇప్పటికీ కొందరు గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తమకు సమాచారం ఉందని, అలా జరిగితే సంబంధిత అధికారులు బాధ్యులవుతారని పేర్కొన్నారు. అబార్షన్లు చేసే వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారికి సూచించారు. ప్రైవేటు ఆసుపత్రులలో నిబంధనలకు అనుకూలంగా సౌకర్యాలు ఉండాలన్నారు. లేని వాటిపై కేసులు నమోదు చేయాలని సూచించారు. అనంతరం అసంక్రమిత వ్యాధులపై ప్రజలకు అవగాహన పెంచే కరపత్రాలను ఆవిష్కరించారు. సమావేశంలో జేసీ యాస్మిన్ బాషా, జిల్లా వైద్య ఆరోగ్యాధికారి మారుతిరావు, మండల వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

భూసేకరణకు రూ.321 కోట్లు

- ప్రాజెక్టులపై ఇరిగేషన్ సీఎస్ జోషి వీడియోకాన్ఫరెన్స్



వీడియోకాన్ఫరెన్స్‌లో కలెక్టర్, జేసీ

సిరిసిల్ల, నమస్తేతెలంగాణ: జిల్లాలో కాళేశ్వరం, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు పనుల నిమిత్తం 3,107 ఎకరాలు సేకరించాల్సి ఉందని అందుకు రూ.321 కోట్ల పరిహారం చెల్లించాల్సి ఉంటుందని కలెక్టర్ కృష్ణభాస్కర్ నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్కే జోషికి స్పష్టం చేశారు. నీటి పారుదల ప్రాజెక్టుల భూసేకరణపై మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్య కార్యదర్శి జోషి మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ మార్చిలోగా సాగునీటి ప్రాజెక్టులు, కాల్వల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ పూర్తి చేయాలన్నారు. అందుకు అవసరమైన నిధుల వివరాలు తెలపాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు 10,11,12 ప్యాకేజీ పనులలో భాగంగా మొత్తం 6,232 ఎకరాలు సేకరించాల్సి ఉండగా, ఇప్పటివరకు 3,125 ఎకరాలు సేకరించామన్నారు. మిగతా 3107 ఎకరాలకు రూ.321 కోట్ల పరిహారం అవసరం ఉంటుందన్నారు. నిధులు మంజూరు చేస్తే అనుకున్న సమయంలో లక్ష్యాన్ని పూర్తిచేస్తామన్నారు. సమావేశంలో జేసీ యాస్మిన్‌బాషా, ఆర్డీఓ పాండురంగ, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రవాణా చేస్తే చర్యలు

- ఇసుక క్వారీని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ కృష్ణభాస్కర్



క్వారీని పరిశీలిస్తున్న కలెక్టర్ కృష్ణభాస్కర్

వేములవాడ రూరల్ : నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ కృష్ణభాస్కర్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం కొడుముంజ ఇసుక క్వారీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృష్ణభాస్కర్ మాట్లాడుతూ ప్యాకేజీ 9, డబుల్‌బెడ్ రూంకు తరలించే ఇసుక క్వారీలను ఆయన తనిఖీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అక్రమంగా ఇసుకను తరలించవద్దనీ, లోడింగ్‌లో ఎలాంటి అక్రమాలకు పాల్పడవద్దనీ సూచించారు. అధిక లోడ్‌తో వెళ్లే లారీలను సీజ్ చేయాలనీ, చెక్ పోస్టులో అలర్ట్‌గా ఉండాలనీ సిబ్బందికి సూచించారు. ఉదయమే ఇసుక లోడ్‌ను ఆపాలనీ సూచించగా దాదాపు ఐదు లారీలు ఇసుక లోడ్‌తో ఉండటంతో వాటిని వేములవాడ పోలీస్‌స్టేషన్‌కు తరలించాలనీ, అధికలోడ్ ఉంటే సీజ్ చేయాలనీ మైనింగ్ ఏడీని అదేశించారు. అలాగే లారీలన్నీ కూడా అధికలోడ్‌తో ప్రయాణిస్తున్నాయనీ సమాచారం అందిందన్నారు. క్వారీలో అక్రమాలు జరిగితే చర్యలు తప్పవనీ సంబంధిత కాంట్రాక్టర్‌కు హెచ్చరించారు. అలాగే డబుల్ బెడ్ రూం ఇసుక క్వారీని ఆపాలనీ, ఇసుక లోడ్ చేయవద్దని ఆదేశించారు. మళ్లీ అదేశాలు జారీ చేసే వరకు క్వారీని నిలుపదల చేయాలనీ తహసీల్దార్ మునీందర్‌కు సూచించారు. ఆయన వెంట మైనింగ్ ఏడీ సైదులు, తహసీల్దార్ మునీందర్, కొడుముంజ సర్పంచ్ పెద్ది నవీన్, ఆర్ఐ ఆసీఫ్‌తో పాటు తదితరులు ఉన్నారు.



మోటార్ సైకిల్‌పై వస్తున్న కలెక్టర్ కృష్ణభాస్కర్

నేటి నుంచి రాజన్న ఆలయంలో

శివదీక్షలు ప్రారంభం

- 22 వసంత పంచమి రోజున అర్ధమండల శివ దీక్షలు
- గురుస్వామి వాసాలమర్రి గోపి

వేములవాడ కల్చరల్ : మహాశివరాత్రిని పురస్కరించుకుని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామివారి క్షేత్రంలో జనవరి 3 బుధవారం నుంచి మండల శివదీక్షలు ప్రారంభవుతున్నాయని గురుస్వామి వాసాలమర్రి గోపి వెల్లడించారు. వేములవాడ రాజన్న ఆలయ కళాభవన్‌లో మండల దీక్షలు తీసుకునే శివదీక్షాపరులు ఉదయం పూజా సమయానికి హాజరుకావాలని తెలిపారు. జవవరి 22 సోమవారం వసంత పంచమి రోజున అర్ధ మండల దీక్షలు తీసుకునే శివదీక్షాపరులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ సమయంలో దాదాపు 300 మంది శివదీక్షాపరులు దీక్షను స్వీకరిస్తారని వారు తెలిపారు.

4న సబ్ జూనియర్ కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల అథ్లెటిక్స్ జట్ల ఎంపికలు

కరీంనగర్ స్పోర్ట్స్ : జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో ఈనెల 4న కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల సబ్ జూనియర్ జిల్లా అథ్లెటిక్స్ జట్లను ఎంపిక చేస్తారని అసోసియేషన్ జిల్లా కార్యదర్శి నందెల్లి మహిపాల్ తెలిపారు. అండర్-10, 12, 14 సంవత్సరాల విభాగాలకు చెందిన క్రీడాకారులను ఈ సెలెక్షన్స్‌లో ఎంపిక చేయడం జరుగుతుందని, ఆసక్తి గల వారు పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రం, పాస్‌ఫోర్ట్ సైజు ఫొటోలతో హాజరుకావాలన్నారు. ఈ ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారు హైదరాబాద్‌లో ఈనెల 8, 9వ తేదీల్లో జరిగే ఇంటర్ డిస్ట్రిక్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఇతర వివరాలకు 9393678899 సెల్ నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

గోరుముద్దకు 'చేయూత' అభినందనీయం

- పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి
- విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా విద్యాధికారి రాధాకిషన్, ఆర్డీఓ పాండురంగ



విద్యార్థినులకు అల్పాహారం అందజేస్తున్న డీఈఓ, ఆర్డీఓ పాండురంగ

గంభీరావుపేట: పదో తరగతి ప్రత్యేక తరగతులలో భాగంగా విద్యార్థులకు అల్పాహారం (గోరుముద్దను) అందించడానికి దాతలు చేయూతనివ్వడం అభినందనీయమని జిల్లా విద్యాధికారి రాధాకిషన్, ఆర్డీఓ పాండురంగ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా విద్యాధికారి, ఆర్డీఓ పాల్గొని వారు మాట్లాడారు. పదో తరగతి విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని వారు సూచించారు. ప్రత్యేక తరగతుల్లో భాగంగా విద్యార్థులకు గోరుముద్ద ద్వారా అల్పాహారం అందజేయడం అభినందనీయమన్నారు. దాతల సహాయంతో అందిస్తున్న గోరుముద్దను సద్వినియోగం చేసుకుంటూ ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, విద్యార్థులు కష్టపడి చదువుతూ మంచి ఫలితాలు సాధించి మండలానికి మంచిపేరు తెచ్చిపెట్టాలని తెలిపారు. నాగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డీఈఓ హాజరై ప్రారంభించారు. విద్యార్థులకు ప్రత్యేక తరగతులలో అల్పాహారాన్ని అందజేయడానికి ముందుకు వచ్చిన ఎంపీటీసీ లక్కిరెడ్డి కమలాకర్‌రెడ్డి, ఆంజనేయులును డీఈఓ, ఆర్డీఓ అభినందించారు. అనంతరం విద్యార్థులకు అల్పాహారం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కమ్మరి గంగసాయవ్వ, జడ్పీటీసీ మల్లుగారి పద్మ, సర్పంచులు పాపాగారి భూలక్ష్మి, దోమకొండ ఎల్లం, మండల విద్యాధికారి బంతిలాల్, ఎంపీడీఓ సురేందర్‌రెడ్డి, తహసీల్దార్ గంగయ్య, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దయాకర్‌రావు, మాజీ జడ్పీటీసీ మల్లుగారి నర్సాగౌడ్, మండల కోఆప్షన్ సభ్యుడు మహబూబ్‌అలీ, ఎంపీటీసీ లక్కిరెడ్డి కమలాకర్‌రెడ్డి, పాఠశాల హెచ్‌ఎంలు భాగ్యరేఖ, శ్రీనివాస్‌రెడ్డి, లింగారెడ్డి, తిరుపతిరెడ్డి, విద్యార్థులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.